





# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక








హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 129, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, శుక్రవారం - 14- జూన్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## అరుణాచల్ సీఎంగా పెమా ఖండూ.. మోదీ శుభాకాంక్షలు



ఈటానగర్: అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరోసారి బీజేపీ నేత పెమా ఖండూ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటుగా మరో 11 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. కాగా, రెండు దశాబ్దాల తర్వాత అరుణాచల్‌లో తొలి మహిళా మంత్రిగా దాసంగ్లు పుల్ ప్రమాణం చేయడం విశేషం. ఇక, గురువారం ఉదయం ఈటానగర్‌లోని డీకే స్టేట్ కన్వెన్షన్ సెంటర్‌లో సీఎంగా పెమా ఖండూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, కిరణ్ రిజుజులతో పాటుగా అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ హాజరయ్యారు. కాగా,

## జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్ మూడవసారి నియామకం



న్యూఢిల్లీ: అజిత్ దోవల్ మళ్లీ జాతీయ భద్రతా సలహాదారుగా నియమితులయ్యారు. మూడవసారి ఆయన ఆ పదవిని చేపట్టనున్నారు. ఇక ప్రధాన మంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా డాక్టర్ పీకే మిశ్రాను నియమించారు. ఈనెల 10వ తేదీ నుంచి ఆ నియామకం అమలులోకి రానున్నట్లు అపాయింట్స్ కమిటీ తెలిపింది. పదవీకాలం సమయంలో పీకే మిశ్రాకు క్యాబినెట్ మంత్రి హోదా ర్యాంక్ ఇవ్వనున్నారు. ప్రధాని మోదీకి సలహాదారులుగా అమిత్ ఖేర్, తరుణ్ కపూర్‌లను నియమించారు. రెండేళ్ల కాలపరిమితి కోసం ఆ ఇద్దర్నీ నియమించారు.

## మళ్లీ జనంలోకి జగన్



- త్వరలో రాష్ట్ర పర్యటన.. మాజీ సీఎం వైఎస్ జగన్ నిర్ణయం!
- రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తానని పార్టీ నేతలకు సమాచారం
- పోలింగ్, కౌంటింగ్ తర్వాత జరిగిన దాడుల్లో గాయపడిన కార్యకర్తలకు పరామర్శ

## ప్రస్తుతం కూటమి హనీమూన్ నడుస్తోంది



అప్పుడు చూసుకుందాం వీళ్ల సంగతి...

ఎమ్మెల్సీలతో సమావేశంలో జగన్ కీలక వ్యాఖ్యలు

ఇటీవలి ఎన్నికల్లో వైసీపీ పరాజయం

శుపాలుడి మాదిరి చంద్రబాబు తప్పులను కూడా లెక్కిద్దాం

# మెగా డీఎస్సీపై తొలి సంతకం

- సీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు... మెగా డీఎస్సీపై తొలి సంతకం
- సచివాలయంలో కోలాహలం
- గురువారం సాయంత్రం 4.41 గంటలకు సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీల ఫైళ్లపై సంతకాలు



వివరాలు 2లో..

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు వేదమంత్రాల నడుమ ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాక్ లో ఉన్న చాంబర్ లో ఈ సాయంత్రం 4.41 గంటలకు చంద్రబాబు సీఎంగా బాధ్యతలు అందుకున్నారు. చంద్రబాబు, నారా భువనేశ్వరి దేవుడి చిత్రపటాల వద్ద కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం, చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన ముఖ్యమైన హామీలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేశారు. చంద్రబాబు తన తొలి సంతకం... మెగా డీఎస్సీ ఫైలుపై చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై రెండో సంతకం చేశారు. పెన్షన్ ను రూ.4 వేలకు పెంచే ఫైలుపై మూడో సంతకం చేశారు. నాలుగో సంతకం... అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ఫైలుపై చేశారు. ఐదో సంతకం... నైపుణ్య గణన (స్కిల్ సెన్సస్) ఫైలుపై చేశారు. కాగా, సీఎం చాంబర్ లో చంద్రబాబుకు

## జగన్ ఫొటో ఉన్నా కిట్స్ పంపిణీ చేయండి..



సీఎం చంద్రబాబు ఆదేశాలు

ఏపీలో మొదలైన చంద్రబాబు మార్కు పాలన


ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పాలనలో మార్పు చూపించిన టీడీపీ అధినేత

# పార్టీ నుంచి జంపింగ్ లు మొదలు




వివరాలు 2లో..

- తెలంగాణలో బీఆర్ఎస్ కథ ముగిసినట్లేనా?
- 39 స్థానాలు గెలుచుకున్న కారు పార్టీ నుంచి ఇప్పటికే ముగ్గురు జంప్
- అదే నిజమైతే 35-22= 15..
- బీఆర్ఎస్ ప్రతిపక్ష హోదా గల్లంతు




హైదరాబాద్: మూలిగే నక్కపై తాటిపండు పడడం అంటే ఇదేనేమో? కష్టాలన్నీ ఒకేసారి చుట్టుముడితే ఇంతేనేమో? సరిగ్గా ఏడాది కిందట కిక్కిరిసి ఉన్న ఆ పార్టీ ఇప్పుడు సగానికి ఖాళీ అవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం.. లోక్ సభ ఎన్నికల్లో చరిత్రలో తొలిసారి ఖాతా కూడా తెరవకపోవడం.. వీటి మధ్యలో అధినేత కుమార్తె జైలుపాలవడం.. ఇలా అన్ని పరిణామాలతో పార్టీ నుంచి పెద్దఎత్తున వలసలు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. ఇంతటితో కథ ముగిసిందా..? బీజేపీ రెండో పెద్ద పార్టీగా ఎదుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ కథ ముగిసినట్లేనా? అనే అనుమానం తలెత్తుతోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలు గెలుచుకున్న కారు పార్టీ నుంచి ఇప్పటికే

## రాష్ట్రంలో మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటు



రెండేళ్లలో 150 మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడి

కలెక్టరేట్లు, బస్టాండ్లు, పారిశ్రామిక, పర్యాటక ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటు

బెంగాల్‌లో దీదీ కా రసోయి, కేరళలో అన్నక్యాంటిన్లపై అధ్యయనం చేసినట్లు వెల్లడి

## కేంద్రమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డి, బండి సంజయ్



- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి బాధ్యతలు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్
- కార్యకర్తల కష్టం వల్లే తెలంగాణలో బీజేపీ గ్రాఫ్ పెరుగుతోందన్న కిషన్

## 'కాళేశ్వరం' విచారణ.. హరీశ్‌రావుకు నోటీసులు..?

కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంపై విచారణ ప్రక్రియ కొనసాగుతోంది



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంపై విచారణ ప్రక్రియ కొనసాగుతోంది. మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ కసరత్తు చేస్తోంది. హరీశ్‌ను జూలై రెండో వారం లేదా ఆ తరువాత విచారణకు కాళేశ్వరం కమిషన్ పిలవనున్నట్లు సమాచారం. అఫిడవిట్ విచారణ పూర్తయిన తర్వాత ప్రజా ప్రతినిధులను, ముందు ఇరిగేషన్ మంత్రిని, తరువాత మాజీ ముఖ్యమంత్రిని కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ పిలువనున్నారు. టెక్నికల్ అంశాలు పూర్తిగా సిద్ధమైన తర్వాతే ప్రజా ప్రతినిధులకు కమిషన్ నోటీసులు ఇవ్వనుంది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్

# 40 శాతం ప్రజలు మనవైపే...

- ప్రలోభాలకు లొంగొద్దు.. కేసులు పెట్టినా భయపడొద్దు
- శాసనసభలో నోరు కట్టడి చేసే అవకాశం ఉంది
- ఈవీఎంలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని జగన్ అభిప్రాయపడ్డారు
- అధికార పార్టీ ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందాలంటే మండలిలో తగినంత బలం ఉండాలి



- ఈ క్రమంలో ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని ఎమ్మెల్సీలకు వైఎస్ జగన్ సూచన

అమరావతి : శాసనసభలో నోరు కట్టడి చేసే అవకాశం ఉంది... శాసనమండలిలోనైనా గట్టిగా ప్రభావం చూపాలని వైసీపీ ఎమ్మెల్సీలకు ఆపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. మిగతా..2లో

# భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు కలిసి పని చేద్దాం

- గత పదేండ్లలో ప్రధాని మోదీ విద్యుత్ కొరతకు చెక్ పెట్టారు..
- ప్రజల జీవితాల్లో విద్యుత్ రంగం కీలకంగా ఉన్నదన్నారు
- బొగ్గు, గనుల శాఖ మంత్రి తనకు ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు అప్పగించారు
- ఉపాధి అవకాశాలు పెంచడంపై నిర్ణయాలు తీసుకుంటాం




ఢిల్లీ: : అన్ని రాష్ట్రాల్లో గత పదేండ్లలో ప్రధాని మోడీ విద్యుత్ కొరతకు చెక్ పెట్టారని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా ఇవాళ కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాకు రెండు శాఖల బాధ్యతలు ఇచ్చారన్నారు. మిగతా..2లో

## అరుణాచల్ సీఎంగా పెమా ఖండూ..
# మోదీ శుభాకాంక్షలు

ఈటానగర్: అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరోసారి బీజేపీ నేత పెమా ఖండూ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటుగా మరో 11 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. కాగా, రెండు దశాబ్దాల తర్వాత అరుణాచల్‌లో తొలి మహిళా మంత్రిగా దాసంగ్లు పుల్ ప్రమాణం చేయడం విశేషం. ఇక, గురువారం ఉదయం ఈటానగర్‌లోని డీకే స్టేట్ కన్వెన్షన్ సెంటర్‌లో సీఎంగా పెమా ఖండూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, కిరణ్ రిజిజులతో పాటుగా అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ హాజరయ్యారు. కాగా, పెమా ఖండూ 2016లో మొదటి సారిగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అరుణాచల్ ప్రదేశ్‌లో 60 స్థానాలకు గానూ 46 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. ఎన్నికలకు ముందే పది స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. మరోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఫేమా ఖండూకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ట్విట్టర్ వేదికగా ప్రధాని మోదీ.. అరుణచల్ అభివృద్ధికి ముఖ్యమంత్రి సహా, మంత్రి వర్గం పాటుపడాలని కోరారు. ఇదిలా ఉండగా.. అరుణాచల్‌ప్రదేశ్ కేబినెట్‌లో రెండు దశాబ్దాల తర్వాత తొలి మహిళా మంత్రిగా దాసంగ్లు పుల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..'నాకు ఎంతో ఆనందంగా ఉంది. బీజేపీ ఓ మహిళకు (రాష్ట్రంలో) క్యాబినెట్ బెర్త్ ఇచ్చింది. బీజేపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు. మహిళా సాధికారత కోసం బీజేపీ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తోంది' అంటూ కామెంట్స్ చేశారు.

## కేంద్రమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డి, బండి సంజయ్

హైదరాబాద్: కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు గురువారం కేంద్రమంత్రులుగా బాధ్యతలను స్వీకరించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి బాధ్యతలు చేపట్టగా.. ఢిల్లీలోని హోంశాఖ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్‌ను అందిస్తున్నట్లు చెప్పారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు. ఇతర దేశాల నుంచి మనం బొగ్గును దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ముమ్ముందు దిగుమతిని తగ్గించి దేశీయంగా ఉత్పత్తిని పెంచుతామన్నారు. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల అధికారులతో ఒక బృందంగా నిబద్ధతతో పని చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. కార్యకర్తల కష్టం వల్లే తెలంగాణలో బీజేపీ గ్రాఫ్ క్రమంగా పెరుగుతోందన్నారు. తమ ఓటింగ్ శాతం అసెంబ్లీ ఎన్నికల నుంచి లోక్ సభ ఎన్నికల నాటికి 14 శాతం నుంచి 36 శాతానికి పెరిగిందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ఓటర్లు కూడా లోక్ సభ ఎన్నికల్లో మాత్రం బీజేపీకి వేశారని తెలిపారు.

## మళ్లీ జనంలోకి జగన్

అమరావతి: ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమితో డీలా పడ్డ వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మళ్లీ జనంలోకి వెళ్లాలని జగన్ నిర్ణయం తీసుకున్నారట. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తానని పార్టీ నేతలకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. పోలింగ్, కౌంటింగ్ తర్వాత జరిగిన దాడుల్లో గాయపడిన కార్యకర్తలను పరామర్శిస్తారట. ఈ నేపథ్యంలో రోజూ ముఖ్య నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులతో భేటీ అవుతున్నారు. ఇప్పటికే పార్టీ పరంగా కమిటీలు వేసినట్లు సమాచారం.

## జగన్ ఫొటో ఉన్నా కిట్స్ పంపిణీ చేయండి..

అమరావతి: చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా నిన్న ప్రమాణం చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు మార్కు పాలన మొదలైంది. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పాలనలో మార్పు చూపించారు. ప్రత్యర్థులపై కక్ష సాధింపు చర్యలు, పగ ఉండవని నిరూపించారు. రాష్ట్రంలో స్కూల్స్ పున:ప్రారంభమైన నేపథ్యంలో జగన్ ఫొటో ఉన్నా సరే విద్యార్థులకు ఆ కిట్ లనే పంపిణీ చేయాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజాధనం దుర్వినియోగం చేయవద్దంటూ చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

చంద్రబాబు నిర్ణయంపై టీడీపీ ఆసక్తికర ట్వీట్

ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, తాజాగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబుకు ఎంత తేడా అంటూ తెలుగుదేశం పార్టీ ఓ ఆసక్తికర పోస్ట్ చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబుకు పేరొస్తుందని, వైఎస్ జగన్ తన హయాంలో పేదలకు తక్కువ ఖర్చుతో అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను రద్దు చేసి పేదల కడుపుకొట్టాడని పేర్కొంది. కానీ చంద్రబాబు మాత్రం ప్రజాధనం వృథా అవకూడదని భావించి మాజీ సీఎం జగన్ బొమ్మ ఉన్న స్కూల్ పిల్లల కిట్స్ ను విద్యార్థులకు అలాగే పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రజాధనం వృథా అవకూడదని ఆలోచించే చంద్రబాబుకు, మాజీ సీఎం జగన్ కు చాలా వ్యత్యాసం ఉందని టీడీపీ ఎక్స్ లో పోస్ట్ చేసింది. తన పాలనలో కక్ష సాధింపు చర్యలు ఉండవని, పగ ప్రతీకారాలకు తావులేదని, తుగ్లక్ నిర్ణయాలు అసలే ఉండవని చంద్రబాబు చెప్పారు. తాను చెప్పిన మాట మేరకు.. పాలనలో పగ ప్రతీకారాలకు చోటు ఉండకూడని భావించి జగన్ బొమ్మ ఉన్న స్కూల్ కిట్స్ ను విద్యార్థులకు అలాగే పంపిణీ చేయాలని చంద్రబాబు ఆదేశించారని పేర్కొంటూ ఓ న్యూస్ క్లిప్‌ను టీడీపీ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.

## మెగా డీఎస్సీపై తొలి సంతకం

మొదటి పేజి తరువాయి

టీడీపీ అగ్రనేతలు, అధికారులు, విద్యార్థినులు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కూడా శుభాకాంక్షలు తెలిపారు.మెగా డీఎస్సీలో భాగంగా 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇందులో ఎస్జీటీ పోస్టులు 6,371... స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 7,725... టీజీటీ పోస్టులు 1,781... పీజీటీ పోస్టులు 286, పీఈటీ పోస్టులు 132, ప్రిన్సిపల్స్ పోస్టులు 52 ఉన్నాయి.

## రాష్ట్రంలో మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 13 : సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 'మహిళా శక్తి – క్యాంటీన్ సర్వీస్'లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటుపై నేడు సచివాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఆరోగ్య శాఖ కమీషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ హనుమంత రావు, టూరిజం శాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్ స్టాండ్‌లు పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే,'అన్న' క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీకా రసోయ్ అనే పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్‌ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్‌ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు వివరించారు. ఈ క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.


## 'కాళేశ్వరం' విచారణ.. హరీశ్‌రావుకు నోటీసులు..?

మొదటి పేజి తరువాయి

జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ గురువారం నీటిపారుదల శాఖలోని హైడ్రాలజీ విభాగం ఇంజనీర్లతోపాటు కమిషన్‌కు సహకరించేందుకు ఏర్పాటైన నిపుణుల కమిటీ సభ్యులను విచారించింది. నిపుణుల కమిటీ ఇప్పటికే బరాజ్‌లకు చేసిన తనిఖీ నివేదికను కమిషన్‌కు సమర్పించింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్ ల నిర్మాణ పనులను నిర్ణీత గడువు (టైమ్ బౌండ్)లోగా పూర్తి చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒత్తిడి చేసిందని జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్‌కు బరాజ్‌ల నిర్మాణ సంస్థలు తెలిపాయి. పనులు సత్వరంగా పూర్తి చేయాలంటూ పరుగులు పెట్టించిందని పేర్కొన్నా యి. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి బరాజ్‌లను అప్పగించామని వివరించాయి. ఈ అంశాలను నెలాఖరు లోగా అఫిడవిట్ రూపంలో సమర్పించాలని నిర్మాణ సంస్థలను జస్టిస్ పినాకి చంద్రఘోష్ ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంపై న్యాయవిచారణలో భాగంగా బుధవారం బీఆర్‌కేఆర్ భవన్‌లోని కార్యాలయంలో నిర్మాణ సంస్థల ఉన్నతాధికారులను ఆయన ప్రశ్నించారు. మేడిగడ్డ బరాజ్ నిర్మాణ సంస్థ 'ఎల్‌అండ్‌టీ' తరఫున ఉపాధ్యక్షులు ఎంవీ కృష్ణరాజు, సురేశ్‌కుమార్, సీనియర్ డీజీఎం రంజీష్ చౌహాన్, అన్నారం బరాజ్ నిర్మాణ సంస్థ 'అఫ్కాన్స్–విజేత జేవీ' తరఫున హైడ్రో ప్రాజెక్టుల విభాగాధిపతి కె.మల్లికార్జునరావు, జీఎం శేఖర్‌దాస్, సుందిళ్ల బరాజ్ నిర్మాణ సంస్థ 'నవయుగ' తరఫున డైరెక్టర్ రామేశ్ యెద్దూరి, ప్రాజెక్టు మేనేజర్ కె.ఈశ్వర్‌రావు, జీఎం సి.మాధవ్ తదితరులు కమిషన్ ఎదుట హాజరై సమాధానాలు ఇచ్చారు.

# పార్టీ నుంచి జంపింగ్ లు మొదలు

మొదటి పేజి తరువాయి



కారు పార్టీ నుంచి ఇప్పటికే ముగ్గురు జంప్ అయ్యారు. వీరంతా అధికార కాంగ్రెస్ లో చేరారు. ఇంతలో లోక్ సభ ఎన్నికలు రావడంతో వలసలు ఆగాయి. ఇప్పుడు అవి కూడా పూర్తికావడం, బీఆర్ఎస్ ఘోర ప్రదర్శన చేయడంతో మళ్లీ పార్టీ నుంచి జంపింగ్ లు మొదలు కానున్నట్లు చెబుతున్నారు.కొన్ని విశ్లేషణల ప్రకారం బీఆర్ఎస్ నుంచి ఏకంగా 22 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్, బీజేపీ వైపు చూస్తున్నారని సమాచారం. కారు పార్టీలో తమకు భవిష్యత్ ఉండదని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కువమంది ఎమ్మెల్యేలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ లో చేరేందుకే మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. కాగా, కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతితో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ నెగ్గింది. దీంతో బీఆర్ఎస్ బలం 38 కి తగ్గింది. ముగ్గురు ఇప్పటికే కాంగ్రెస్ లో చేరారు. అంటే నికరంగా 35 మంది ఎమ్మెల్యేలే ఉన్నారు. జంపింగ్ లను కూడా కలుపుకొని బీఆర్ఎస్ బలం 38 అనుకున్నా.. 22 మంది పార్టీ మారితే మిగిలేది 16 మంది ఎమ్మెల్యేలు మాత్రమే. తెలంగాణ శాసనసభలో మొత్తం సభ్యుల సంఖ్య 119. ప్రతిపక్ష హోదా రావాలంటే ఇందులో పది శాతం ఎమ్మెల్యేలు ఉండాలి. అంటే.. 19. కానీ, బీఆర్ఎస్ కు 16 మంది మాత్రమే మిగులుతున్నారు. దీంతో ముందుగా ప్రతిపక్ష హోదా గల్లంతు కానుంది. కేసీఆర్ నేర్పిన విద్యనే.. అధికారంలో ఉండగా విపక్ష ఎమ్మెల్యేలు ఒక్కొక్కరినీ కాకుండా.. గుంపుగా చేర్చుకుని పార్టీలను దెబ్బకొట్టారు కేసీఆర్. ఇప్పుడు అదే విధంగా ఆయన పార్టీ నుంచి 22 మంది కాంగ్రెస్ లోకే వెళ్లారనుకుంటే.. బీఆర్ఎస్ శాసనసాభ పక్షం విలీనం అయినట్లే. ఇలా చేస్తే ఫిరాయింపుల చట్టం వర్తించదు. ఈ దిశగానే కాంగ్రెస్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో 2/3 వంతు మంది (దాదాపు 26 మంది) ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఫిరాయింపుల చట్టం వర్తించదు. పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నామని వీళ్లంతా స్పీకర్ కు లేఖ ఇస్తే, ఆ గ్రూపునే అసలైన బీఆర్ఎస్ ఎల్పీగా గుర్తిస్తారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్, టీడీపీలకు ఇలాంటి పరిస్థితే వచ్చింది. రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే? బీఆర్ఎస్ నుంచి ఒకేసారి అంతమంది ఎమ్మెల్యేలు జంపింగ్ సాధ్యమా? అనేది ప్రశ్న. ఏమో..? రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే.. సరే 22 మంది కాకున్నా.. కనీసం 11 మంది కాంగ్రెస్ లోకి వెళ్లినా కారు పార్టీకి అది పెద్ద దెబ్బనే.

# ప్రస్తుతం కూటమి హనీమూన్ నడుస్తోంది

అమరావతి: ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ కూటమి హనీమూన్ నడుస్తోందని, వాళ్లకు కొంత సమయం ఇచ్చిన తర్వాత పోరాటం మొదలుపెడదామని మాజీ సీఎం జగన్ అన్నారు.ఆయన వైసీపీ ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు హయాంలో పాపాలు చాలా త్వరగా పండుతాయని, గతంలోనూ చంద్రబాబు పాపాలు ఎలా పండాయో అందరం చూశామని తెలిపారు. శిశుపాలుడి నూరు తప్పుల మాదిరిగా చంద్రబాబు తప్పులను కూడా లెక్కిద్దామని పిలుపునిచ్చారు. ఆ తర్వాత ప్రజల్లోకి వెళ్లి ముమ్మరంగా పోరాటం సాగిద్దామని పేర్కొన్నారు. అసెంబ్లీలో వైసీపీకి ఏమంత బలం లేదని, దాంతో అక్కడ అధికార పక్షానిదే ఆధిపత్యం ఉంటుందని జగన్ పేర్కొన్నారు. అయితే మండలిలో వైసీపీకి బలం ఉన్న విషయాన్ని గుర్తించాలని సూచించారు. తమను ఎవరూ ఏమీ చేయలేరని, మహా అయితే నాలుగు కేసులు పెడతారేమో అని జగన్ వ్యాఖ్యానించారు. "ఇటీవలి ఎన్నికల ఫలితాలు శకుని పాచికల మాదిరి ఉన్నాయి. ఈవీఎంల గురించి దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. గత కొన్ని రోజులుగా జరిగిన పరిస్థితులు మీకు తెలుసు. ఎన్నికల ఫలితాలతో మనో స్థైర్యాన్ని కోల్పోవద్దు. మేనిఫెస్టోను పరమ పవిత్రంగా భావించి 99 శాతం హామీలు అమలు చేశాం. ఫలానా పథకం అమలు జరిగిందా, లేదా అనేది ప్రజలను అడిగి మరీ టిక్ పెట్టించాం. ప్రజామోదం పొందిన తర్వాత ఎన్నికలకు వెళ్లాం... కానీ ఎన్నికల్లో ఏం జరిగిందో అర్థం కావడంలేదు. 2019 నుంచి 2024 వరకు కాలం వేగంగా గడిచిపోయింది. 2029 కూడా అంతే వేగంగా వస్తుంది. సినిమాలో ఇది ఫస్ట్ హాఫ్ మాత్రమే... సెకండాఫ్ మిగిలే ఉంది. గతంలోనూ ఇలాంటి సంక్షోభ పరిస్థితుల నుంచి పైకి లేచాం. ఇటీవల ఎన్నికల్లో మనకు 40 శాతం ఓట్లు వచ్చాయి... అంటే దానర్థం ఇంటింటికీ మనం చేసిన మంచి బ్రతికే ఉంది. వాళ్ల పాపాలు పండనిద్దాం... ఆ తర్వాత మనమేంటో చూపిద్దాం. ఓటు వేయని వాళ్లపై అమానవీయ రీతిలో దాడులు చేస్తున్నారు... ఇదొక పాపం. కేంద్రంలో చంద్రబాబుకు అనుకూల పరిస్థితులు ఉండి కూడా ప్రత్యేక హోదా అడగకపోవడం రెండో పాపం. రాబోయే రోజుల్లో వీళ్లు ఇంకా చాలా పాపాలు చేస్తారు. ఆ పాపాలన్నీ పండేవరకు మనం ధైర్యంగా నిలబడాలి. ఇక, అసెంబ్లీలో మనకున్న సంఖ్యాబలం ప్రకారం ప్రతిపక్ష హోదా ఇస్తారా అనేది సందేహమే. ఓటు వేయలేదని ఆస్తులకు నష్టం కలిగిస్తూ, వ్యక్తులపై దాడులు చేస్తున్న వీళ్లకు మనకు ప్రతి పక్ష హోదా ఇచ్చేంత నైతిక విలువలు ఉన్నాయా? అనేది కూడా సందేహమే. మనం కచ్చితంగా ప్రజల్లోనే ఉందాం. రోజులు గడిచే కొద్దీ మనం మరింతగా ప్రజల్లోకి వెళదాం. గతంలో నేను 14 నెలల పాటు పాదయాత్ర చేశాను. ఆ వయసు, ఆ సత్తువ నాలో ఇప్పటికీ ఉన్నాయి. ప్రజలతో కలిసి పోరాటం ముమ్మరం చేద్దాం. మనం చేయాల్సిందల్లా వాళ్ల పాపాలు పండేదాకా వేచి చూడడమే!" అంటూ జగన్ వైసీపీ ఎమ్మెల్సీలకు ధైర్యం నూరిపోశారు.

# 40 శాతం ప్రజలు మనవైపే...



అమరావతి : శాసనసభలో నోరు కట్టడి చేసే అవకాశం ఉంది... శాసనమండలిలోనైనా గట్టిగా ప్రభావం చూపాలని వైసీపీ ఎమ్మెల్సీలకు ఆపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. శాసనమండలిలోనైనా గట్టిగా ప్రభావం చూపాలని వైసీపీ ఎమ్మెల్సీలకు ఆపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ సూచించారు. గురువారం వైఎస్ జగన్ వైసీపీ ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీలు ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ ఎమ్మెల్సీలకు సూచించారు. 40 శాతం ప్రజలు మనవైపే ఉన్నారంటూ గుర్తుచేశారు. మనం చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తున్నాయి.. ఎన్నికల ఫలితాలు శకుని పాచికల మాదిరి ఉన్నాయంటూ వివరించారు. ఈవీఎంలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన హనీమూన్ నడుస్తోందని.. వారికి మరికొంత సమయం ఇచ్చి..తర్వాత పోరాడుదాం.. అంటూ ఎమ్మెల్సీలకు వివరించారు. అసెంబ్లీలో తమ నోరును కట్టడి చేసే అవకాశం ఉందని.. మండలిలో గట్టిగా పోరాడుదాం అంటూ జగన్ సూచించారు. ఇటీవల జరిగిన జనరల్ ఎలక్షన్‌లో ఘోర ఓటమిపాలైన వైసీపీకి, శాసనమండలిలో మాత్రం 39 మంది ఎమ్మెల్సీల బలం ఉంది. త్వరలో అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీలతో జగన్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. శాసనమండలిలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతోపాటు ఇతర కీలక బిల్లులను త్వరలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన మరికొన్ని బిల్లులను కూడా ఉపసంహరించే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో శాసనసభలో బలం లేకపోయినా.. మండలిలో ఉన్న బలంతో ఆయా బిల్లుల విషయంలో ప్రభుత్వ నిర్ణయాల్ని ప్రశ్నిస్తూ ప్రతిఘటనకు అవకాశం ఉంటుంది. అలాగే అధికార పార్టీ ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందాలంటే మండలిలో తగినంత బలం ఉండాలి. ఈ క్రమంలో ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని ఎమ్మెల్సీలకు వైఎస్ జగన్ సూచించినట్లు తెలుస్తోంది.

### త్వరలో రాష్ట్ర వ్యాప్త పర్యటన..?

ఇదిలాఉంటే.. రాష్ట్ర వ్యాప్త పర్యటనకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సిద్ధమైనట్లు చర్చ జరుగుతోంది.. టీడీపీ నేతల దాడులకు గురైన బాధితులను పరామర్శించాలని ఎమ్మెల్సీల సమావేశంలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల తర్వాత జరిగిన దాడులపై కేంద్రానికి, రాష్ట్రపతికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం..

# భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు కలిసి పని చేద్దాం




ఢిల్లీ: : అన్ని రాష్ట్రాల్లో గత పదేండ్లలో ప్రధాని మోడీ విద్యుత్ కొరతకు చెక్ పెట్టారని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా ఇవాళ కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాకు రెండు శాఖల బాధ్యతలు ఇచ్చారన్నారు. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా ఇవాళ కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాకు రెండు శాఖల బాధ్యతలు ఇచ్చారన్నారు. ఈ మేరకు ఇవాళ బొగ్గు, మైనింగ్ శాఖల మంత్రిగా బాధ్యతలు తీసుకున్నానని తెలిపారు. ఇప్పటి వరకు ప్రహ్లాద్ జోషి, అంతకు ముందు పీయూష్ గోయల్ ప్రధాని మోడీ ఆశీర్వాదంతో ఈ శాఖలో పనిచేశారన్నారు. ప్రజల జీవితాల్లో విద్యుత్ రంగం కీలకంగా ఉన్నదన్నారు. పదేండ్ల క్రితం దేశంలో తీవ్ర విద్యుత్ కొరత ఉండేదని అన్నారు. హైదరాబాద్ లో పారిశ్రామికవేత్తలు సమ్మె చేసిన ఘటనలు మనం చూశామన్నారు. కరెంట్, నీళ్ల కొరత ఉండేది. పంటలు ఎండిపోయేవి. అన్ని రాష్ట్రాల్లో గత పదేండ్లలో ప్రధాని మోడీ విద్యుత్ కొరతకు చెక్ పెట్టారు. ప్రధాని మోడీ నాయకత్వంలో గత పదేండ్ల నుంచి వ్యవసాయానికి, పరిశ్రమలకు, గృహాలకు సరిపోను కరేంట్ వస్తున్నది. దానికి ప్రధానమైన కారణం.. బొగ్గు అన్నారు. దీని ద్వారానే ఈరోజు ఎక్కువ శాతం విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ఇతర దేశాల నుంచి మనం కొంత దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మన అవసరాలకు సరిపోయెలా బొగ్గు ఉత్పత్తిని పెంచుతామన్నారు. దేశంలో ఉన్న ఖనిజాలను బయటకు తీయడం, ఉపాధి అవకాశాలను పెంచడం, భారత్ ఖనిజాలను ఇతరదేశాలకు ఎగుమతి చేసి ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తామన్నారు. దేశ ప్రజల ఆకాంక్షల మేరకు, మోడీ సంకల్ప్ పత్రంలో పేర్కొన్నట్టుగా ఈ ఐదేండ్లు పూర్తి స్థాయిలో నాకు అప్పగించిన శాఖల బాధ్యతలను నెరవేరుస్తానని తెలిపారు. శక్తివంతమైన భారత్ ను రూపొందించడంలో బొగ్గు, మైనింగ్ శాఖల పాత్ర కీలకం అన్నారు. దాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ శాఖల్లో చాలా సీనియర్, ఉత్తమ అధికారులు ఉన్నారన్నారు. వారందరితో కలిసి టీమ్ వర్క్ తో పనిచేసి భారత్ ను అగ్రపథంలో నడిపించేందుకు క్రమశిక్షణతో, చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. బొగ్గు, గనుల శాఖ మంత్రి తనకు ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు అప్పగించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నేడు అధికారికంగా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో విద్యుత్ లేకుండా, ఏ పని కూడా కాదని.. విద్యుత్ కోతల కారణంతో అనేక మంది రైతులు దేశంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మోదీ వచ్చిన తర్వాత విద్యుత్ కష్టాలు లేవన్నారు. పవర్ మినిస్ట్రీ, రైల్వే మినిస్ట్రీ, పర్యావరణ శాఖలకు, బొగ్గు గనుల శాఖకు అనుబంధం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. అన్ని మంత్రిత్వ శాఖలను కలుపుకొని ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో మనకు కావాల్సిన బొగ్గును మనం ఉత్పత్తి చేసుకుంటామని వెల్లడించారు. ఉపాధి అవకాశాలు పెంచడంపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు అందరం పని చేయాలన్నారు. ప్రధాని మోదీ దేశ ఆకాంక్షలు కోసం ముందుకు వెళుతున్న ఆయనతో పాటు అందరూ నడవాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నీట్ గ్రేస్ మార్కుల తొలగింపు.. ఆ విద్యార్థులకు మళ్లీ పరీక్ష




ఢిల్లీ : దేశవ్యాప్తంగా ఉన్న వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం ఇటీవల నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్) వివాదంపై సుప్రీంకోర్టులో ట్విస్ట్ చోటుచేసుకుంది. ఈ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. విచారణ కమిటీ సూచనల మేరకు 1563 మంది విద్యార్థులకు కలిపిన గ్రేస్ మార్కులు తొలగిస్తామని సుప్రీంకోర్టుకు తెలియజేసింది. అదేవిధంగా, పరీక్ష సందర్భంగా విలువైన సమయం కోల్పోయిన విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించింది. జూన్ 23న ఈ 1563 మంది విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించి జూన్ 30 లోగా ఫలితాలు ప్రకటిస్తామని చెప్పింది. ఈ నిర్ణయంతో నీట్ రాసిన విద్యార్థులు అందరికీ న్యాయం జరుగుతుందని పేర్కొంది. ఒకవేళ తిరిగి పరీక్ష రాసేందుకు నిరాకరించిన వారికి గత పరీక్షలో వచ్చిన మార్కులనే (గ్రేస్ మార్కులు కాకుండా) పరిగణనలోకి తీసుకుని తిరిగి ర్యాంకులు కేటాయిస్తామని తెలిపింది.

ఏంటీ వివాదం..

నీట్ పరీక్ష నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం వల్ల 1563 మంది విద్యార్థులు విలువైన సమయం కోల్పోయారు. ఎన్ సీఈఆర్ టీ పాఠ్యపుస్తకాలలో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద టైం వృథా అయింది. దీనిపై బాధిత విద్యార్థులు ఆందోళన చేయడంతో వారికి గ్రేస్ మార్కులు కలిపారు. ఫలితం మాత్రం విపరీతంగా వచ్చింది. గ్రేస్ మార్కులు కలపడంతో 67 మందికి 720 మార్కులకు 720 మార్కులు వచ్చాయి. హరియాణాలోని ఓ పరీక్ష కేంద్రంలో నీట్ రాసిన అభ్యర్థులు ఆరుగురికి ఫుల్ మార్కులు వచ్చాయి. దీంతో దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమయ్యాయి. పరీక్ష పత్రం లీక్ అయిందనే వదంతులు వ్యాప్తి చెందాయి. ఈ పరిణామాలతో పలువురు అభ్యర్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల ప్రతినిధులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కౌన్సెలింగ్ ఆపేయాలంటూ వారు చేసిన విజ్ఞప్తిని తిరస్కరించిన సుప్రీం కోర్టు.. విద్యార్థుల ఆరోపణలపై స్పందించాలంటూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను ఆదేశించింది.

విచారణ కమిటీ..

నీట్ పరీక్ష నిర్వహణ, ఫలితాల వెల్లడిలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. నలుగురు సభ్యులతో కేంద్ర విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఈ కమిటీ తాజాగా నివేదిక ఇచ్చింది. ఈ సూచనల మేరకు గ్రేస్ మార్కులు తొలగింపు, బాధిత విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సుప్రీంకోర్టుకు కేంద్రం వివరించింది.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమిరెడ్డి కరం చంద్



మెట్టుపల్లి **(గౌతమ్ న్యూస్ ):** రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తెరుచుకున్న నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూళ్లకు తప్పనిసరిగా హాజరయ్యేలా విధిగా బాధ్యత నిర్వర్తించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం హైదరాబాదు నుండి మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. నిరక్షరాస్యత నిర్మూలించి, అక్షరాస్యతను పెంపొందించడంలో భాగంగా, తమ తల్లిదండ్రులైన మాజీ శాసనసభ్యులు కొమిరెడ్డి రాములు, జ్యోతక్క లు ఎంతగానో కృషి చేశారని అన్నారు. నిరక్షరాస్యత తో కొట్టుమిట్టాడుతున్న కోరుట్ల నియోజకవర్గంలో బడులకు బాటలు వేసి, అక్షరాస్యతను పెంపొందించారని, మారుమూల ప్రాంతాలు మొదలుకొని నేటి మున్సిపల్ పట్టణాల వరకు గుడులతో సమానంగా బడులు నిర్మించి, విద్యాభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తోందని, దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే లక్ష్యంతో విద్యారంగానికి సీఎం అధిక ప్రాధాన్యమిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యా బోధన సాగుతోందని, గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, దీనిని ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## బ్యూటీసీయన్ కోర్సులో ఉచిత శిక్షణ,వసతి

ఏటూరునాగారం (హాసన్ పర్తి)**(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో హసన్పర్తి నందు గిరిజన మహిళలకు (మాత్రమే)బ్యూటిషన్, మగ్గం వర్క్ 30 రోజుల కోర్సు ఉచితంగా ఇవ్వబడును. ఈ శిక్షణ కాలంలో కోర్సుకు సంబంధించిన మెటీరియల్స్ ఉచితంగా ఇవ్వబడును ఉచిత హాస్టల్ మరియు భోజన సదుపాయం కలదు. మండలాల వారీగా సంప్రదించవలసిన నంబర్లు ఏటూరు నాగారం, కన్నాయిగూడెం వాజేడు 9490341911,మంగపేట, వెంకటాపురం (నూగురు) 8008932159, తాడ్వాయి, గోవిందరావుపేట ములుగు, వెంకటాపురం (రామప్ప) 7981633716 నంబర్లకు సంప్రదించగలరు.

## ప్రతిఘటన ఉద్యమంలో కా. రాధక్క పాత్ర అమోఘం

### రాధక్క మరణం విప్లవ ఉద్యమానికి తీరని లోటు.

### సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి హర్జ.



టేకులపల్లి**(గౌతమ్ న్యూస్ ):** 1969లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినీస్టు) విప్లవ దశ దిశను మార్చింది గోదావరిలోయ ప్రతిఘటన పోరాటమని దీని రూపకర్త కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించారని 1970లో పగిడేరులో ప్రతిఘటన సాయుధ పోరాటాన్ని ప్రారంభించారని చనిపోయే వరకు కామ్రేడ్ సిపి గారు రహస్య జీవితాన్ని గడిపా రని,ఆయన జీవిత సహచరిగా రాజకీయ వారసురాలుగా కా. రాదక్క 86 సంవత్సరాల వయసులో జూన్ 11న అమరత్వం పొందారని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి భూక్య హర్జా తెలిపారు. కా.రాధక్క చిత్రపటానికి పార్టీ ఆధ్వర్యంలో 13న మండల కేంద్ర మైన టేకులపల్లిలో జోహార్లు తెలియజేశారు.ఈ సందర్భంగా భానుచందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హర్జ మాట్లాడుతూ కామ్రేడ్ రాదక్క చండ చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరిగానే కాకుండా ప్రత్యక్షంగా ప్రతిఘటన పోరాటంలో పాల్గొన్నారని గోదావరి లోయ పోరాట ప్రాంతమైన ఇల్లెందు,బూర్గంపాడు, భద్రాచలం,వరంగల్,ములుగు ప్రాంతాలలో సాయుధ దళాలకు ఆమె నాయకత్వం వహించారని ఆయన తెలిపారు.అనేకమార్లు పోలీసు దాడులను ఆమె ఎదుర్కొంటున్నారని రహస్య జీవితాల్లోనూ బహిరంగ జీవితంలోనూ ఆమె ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నికార్సైన విప్లవనేతగా నిలిచారన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో తలెత్తిన రివిజనిస్ట్,మితవాద పెడ ధోరణులకు వ్యతిరేకంగా ఆమె మనోధైర్యంతోటి పోరాడారని తెలిపారు. కామ్రేడ్ రాధక్కపై మితవాదులు,దుష్ప్రచారాలు, దాడులు అనేకం సాగించినప్పటికీ ఆమె గుండె ధైర్యంతో ఎదుర్కొన్నా రని వారు వివరించారు. విప్లవద్యమంలో జీవితాంతం నిలిచి పోరాడిన రాధక్క 2024 జూన్ 11న హైదరాబాదులో మరణించారని ఆమె వృద్ధాప్యంతో పాటు,క్యాన్సర్ వ్యాధి బారినబడి తుది శ్వాస విడిచారని వారు తెలిపారు.అమరత్వం పొందిన కామ్రేడ్ రాధక్కకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు ఆమె నమ్మిన ప్రతిఘటన పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కంకణ బద్ధలవుతున్నట్లు,ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నట్లు హర్జ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం ( పివైఎల్) రాష్ట్ర కార్యదర్శి నోముల బానుచందర్, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి భూక్యా నర్సింగ్, ఐఎఫ్టియు నాయకులు మంచ, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు నోముల కళావతి, పివైఎల్ మండల కార్యదర్శి తోటకూరి. సతీష్, నరేందర్,భూక్య కిర్య, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన

### మహబూబాబాద్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు డాక్టర్ తోట సంపత్ కుమార్



మానుకోట జిల్లా/న్యూఢిల్లీ **(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు డాక్టర్ తోట సంపత్ కుమార్ గురువారం రోజు ఢిల్లీలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ తోట సంపత్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్చాలు ఇచ్చి, శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు గర్వించదగ్గ తెలంగాణ ముద్దుబిడ్డ, అలుపెరుగని నాయకుడు, ప్రజల వెంట ఉండి అనేక పోరాటాలు చేసి ప్రజల మనల్ని పొంది తెలంగాణలో బిజెపి పార్టీ బలోపేతానికై కృషిచేసి పార్టీని ఉన్నత శిఖరాలకు చేర్చి, ఊరు ఊరునా, పల్లె పల్లెనా బీజేపీని గుర్తుండేలాగా సామాన్యునికి బిజెపిపై అవగాహన కల్పిస్తూ అనేక చైతన్యమైన కార్యక్రమాలను ఏర్పాటు చేసి అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రజల కోసం జీవించే వ్యక్తి బండి సంజయ్. ఇప్పుడు కేంద్ర మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ కోసం పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే వ్యక్తి అని ప్రతి ఒక్కరిని గుర్తుంచుకునే వ్యక్తి అని కొనియాడారు

## మరమత్తులకు నోచుకోని మిషన్ భగీరథ పైపు లైన్

### స్థానికులు పలు మార్లు పిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు







బయ్యారం**(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కేంద్రంలో గత నెల రోజులుగా మిషన్ భగీరథ మెయిన్ పైపులు లీక్ కావడంతో నీరు వృధాగా రోడ్లపై ప్రవహిస్తుంది. మండల కేంద్రంలోని పశువుల దవాఖాన ప్రక్కన,జడ్ పి ఎస్ ఎస్ బాలుర పాఠశాల ఎదురుగా,జూనియర్ కళాశాల ఎదురుగా,నల్లాల బావి ప్రక్కన పలు ప్రాంతాలలో మంచినీరు వృధా కావడంతో నీరు కలుషితం అవుతుందని గ్రామప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కలుషితమైన మురికి నీరు త్రాగటం వలన ఈ వర్షాకాలంలో రోగాలు వ్యాపించే ప్రమాధం ఉందని గ్రామప్రజలు వాపోతున్నారు. మిషన్ భగీరథ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండా వెంటనే పైపు లైన్ మరమత్తులు చేయించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య. మంత్రి సీతక్క



ఏటూరునాగారం(బండారుపల్లి)**(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు. ప్రతి పేదవాడికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉంది. ఐకాన్ ఆఫ్ నాలెడ్జ్ గా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు స్ఫూర్తి.ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్దులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని ప్రతి పేదవారికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయితీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి 2024-25 విద్య సంవత్సరంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన జరుగుతుందని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏకరూప



దుస్తులు,పాఠ్య పుస్తకాలు,ఉచిత భోజనం , ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు ఉచిత వసతి తో పాటు కాస్మెటిక్స్ ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యా రంగాలకు పెద్దపీట వేసిందని విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటారని ప్రభుత్వ పాఠశాలలలో వారి ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి అడుగు పడుతుందని విద్యార్థులు వారి తల్లి తండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే గొప్ప విజయాలు సాదిస్తున్నారని , మహనీయుల జీవిత చరిత్ర , వారు చేసిన కృషి , సాధించిన విజయాలు విద్యార్దులకు పాఠ్య అంశాలుగా బోధించాలని మంత్రి సూచించారు. గ్రామాలలో ఉండే ప్రాథమిక పాఠశాలలలో అగన్వాడి కేంద్రలలోని చిన్నారులకు ఈ విద్య సంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియం నర్సరీ విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని , విద్య ద్వారా వచ్చే విజ్ఞానాన్ని ఎవరు దోచుకోలేరని, విజ్ఞానం తరగని నిధి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాలు విద్యార్దులకు అందుబాటులో ఉన్నారని , పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాటశాలల్లో అత్యధిక విద్యార్థుల నమోదు కొరకు జూన్ 6 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని ఆమె సూచించారు. 2024-25 విద్య సంవత్సరంలో జిల్లాలో చదివే 19,645 మంది పిల్లలకు ఒక జత ఉచిత ఏక రూప దుస్తులను మహిళ సంఘాల ద్వారా కుట్టించడం జరిగిందని వాటికోసం ప్రభుత్వం ఒక జత కు 75 రూపాయలు చెల్లించడం జరుగుతుందని జిల్లాలో మొత్తం ఈ విద్య సంవత్సరంలో 1,71,150 ఉచిత పాఠ్య పుస్తకాలకు గాను 1,42,510 పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 95,913 ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమీటీల ద్వారా మౌలిక వసతుల కల్పించడం కోసం జిల్లా లోని ప్రభుత్వ, లోకల్ బాడీ, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల, గురుకులలో 367 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ లను నూతనంగా నియమించి మౌలిక వసతుల కల్పన కొరకు సుమారు రూ. 6.91 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఐటీడీఏ పరిధిలోని 99 ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఇట్టి పనులను చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా నేటి వరకు 256 పాఠశాలల్లో ఎంపిక చేసిన అన్ని రకాల పనులు పూర్తి చేస్తున్నాం అని పాఠశాలలో 95% పనులు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విద్య సంవత్సరంలో పాఠశాలలకు 6268 డ్యుయల్ డెస్క్ లు, 449 గ్రీన్ చాక్ బోర్డు లు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి లక్ష్య సాధనకు కృషి చేసి తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా విద్యను అభ్యసించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ములుగు ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి,డి ఈ ఓ పాణిని, డీఎస్పీ రవీందర్, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఎం ఈ ఓ లు, విద్యార్థిన, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్య అందుతుందా !!

### పుస్తకాల ముద్రణలో తప్పులు!!

### ప్రభుత్వ పాఠశాలల్లో మారని దుస్థితి!!

నాగర్ కర్నూల్, వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** తరాలు మారిన తలరాతలు మారడం లేదు ,ప్రభుత్వ పాఠశాల లో నెలకొన్న






విధానం ద్వారా పాఠశాలలో మౌలిక వసతులతో పాటు

విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని విద్యాశాఖ అధికారులు తెలిపారు, ప్రభుత్వ పాఠశాలల్లో హేతుబద్దీకరణ చేపట్టకపోవడమే



దుస్థితి మారడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు, 2024- 25 విద్యా సంవత్సరానికి గాను పాఠ్యపుస్తకాల ముద్రణ లో లోప భూయిష్టం నెలకొన్నది విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం తప్పిదం వల్ల పుస్తకాల్లోని "ముందుమాట "లో గత టిఆర్ఎస్ ప్రభుత్వం లోని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పేరుతో పాటు మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సందేశం ముద్రిస్తూ పంపిణీ చేసినట్లు అట్టి పుస్తకాలను తిరిగి ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది, ఈ విధంగా విద్యాశాఖ విద్య పట్ల ఎంత అవగాహన ఉందో అర్థమవుతుంది, విద్యా రంగ వ్యవస్థను సమూలంగా మార్పులు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నూతన విద్యా విధానం పేరుతోనా ఆధునిక విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలలో అందించేందుకు అనేక కార్యక్రమాల పేరుతో శ్రీకారం చుట్టినప్పటికీ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్యా విధానం అందని ద్రాక్షగా తయారయింది, ప్రధానమంత్రి పీఎం శ్రీ స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా పథకం పేరుతోన శ్రీకారం చుట్టిన జాతీయ నూతన విద్యా విధానం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతో పాటు కార్పొరేట్ సాయి వసతులు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంగా గత ఐదు సంవత్సరాల కాలంలో ఇందుకోసం 2.30 కోట్లు నిద్రను కూడా మంజూరు చేసింది, జాతీయ నూతన విద్యా



విద్యార్థులకు క్రీడలు మైదానం, ల్యాబ్ సౌకర్యం, రక్షిత త్రాగునీరు, మరుగుదొడ్లు, అంతర్జాలం తో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు నాణ్యమైన భోజనం వంటి వసతులు కల్పించాలని లక్ష్యంతో ప్రవేశపెట్టిన పథకం నీరు గారి పోతుంది, కేవలం మొక్కుబడిగా విద్యాశాఖ వంతుకు గంతేస్తుందని విమర్శలు వస్తున్నాయి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమైన సందర్భంలో కేవలం విద్యాశాఖ అధికారులతో పాటు ఉపాధ్యాయులు మొక్కుబడిగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చేతులు దులుపుకున్నారని గ్రామాలలోని ప్రజలు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగినట్లు విమర్శలు ఉన్నాయి, ప్రభుత్వ ఉపాధ్యాయుల పిల్లలు కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్నారని పేద విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివించడానికి ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామాల్లోకి వెళ్లినప్పటికీ తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వస్తున్నట్లు తెలిసింది, ప్రభుత్వ ఉపాధ్యాయులు వాళ్ళ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని అప్పుడే ప్రభుత్వ పాఠశాల పై నమ్మకం వస్తుందని వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు, జిల్లా మొత్తం 345 ప్రాథమిక పాఠశాలలు, 136 ప్రాథమికోన్నత పాఠశాలలు, 102 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 70 వేల పైచిలుకు

ఇందుకు నిదర్శమని పలువురు అంటున్నారు, ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల హేతుబద్ధీకరణ కార్యక్రమం ముందుకు సాగరం లేదు హేతుబద్ధీకరణ ద్వారా తక్కువ విద్యార్థుల సంఖ్య ఉన్న పాఠశాలలకు తక్కువ మంది ఉపాధ్యాయులను కేటాయించి ఎక్కువ శాతం విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఎక్కువ శాతం ఉపాధ్యాయులను కేటాయించి వెసలు బాటు ఉంది, కొన్నిచోట్ల విద్యార్థులు లేకపోయినా ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా ఉందని మరికొన్ని చోట్ల విద్యార్థులు అధికంగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల కొరత తక్కువ ఉన్న పాఠశాలలు ఎన్నో ఉన్నాయి, వీటి అన్నింటిని రూపుమాపడానికి హేతుబద్ధీకరణ కార్యక్రమం చేయాలని ప్రభుత్వం ఎంతో సంకల్పంతో ఆలోచించినప్పటికీ ఇప్పటికీ అమలు కాలేదని పలువురు విద్యావేత్తలు అంటున్నారు, అంతేకాక పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు ప్రతినెల నిర్వహించడం లేదని స్కూల్ మేనేజ్మెంటు కమిటీ కూడా మొక్కుబడిగానే పనిచేస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి, విద్యార్థుల సంఖ్యగా అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడం మూలంగా ప్రభుత్వ పాఠశాలలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమైపోతున్నారు, వీటితోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నప్పటికీ మధ్యాహ్న భోజన పథకంలో కూడా నాణ్యత లోపిస్తూ పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందరం లేదని విమర్శలు వస్తున్నాయి, నాణ్యమైన భోజనంతోపాటు విద్యార్థులకు దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు కూడా సకాలంలో అందడం లేదని పాఠశాలలో ప్రారంభమైనప్పటికీ అరకురా పాఠ్యపుస్తకాల సరఫరా చేస్తున్నారని పాఠశాలల్లో ఎక్కడ చూసినా విషసర్పాలు, శిథిలావస్థలో ఉన్న పాఠశాల గదులు త్రాగునీటితో విద్యార్థులు అలమటించిపోతున్నారు, జూన్ నెల వస్తే చాలు రాజకీయ నాయకులు విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ఉపాధ్యాయులు వంతుకు గంతేస్తూ పాఠశాలపై ఊక దుంకుడు ఉపన్యాసాలతో కాలం వెళ్ళదీస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా చిత్తశుద్ధితో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం వసతులు కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు,

# పాఠశాలలకు చేరుకున్న పాఠ్యపుస్తకాలు!!

### వనపర్తి జిల్లాలో 99% పుస్తకాల పంపిణీ!!

### జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్,,,, మహానంది వెల్లడి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): వనపర్తి జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు



ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాల పంపిణీ పూర్తి చేసినట్లు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది తెలిపారు, వనపర్తి జిల్లాలోని 345 ప్రాథమిక పాఠశాలలు 136 ప్రాథమికోనత పాఠశాలలతో పాటు 102 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలను సరఫరా చేసిందని ప్రభుత్వం నుంచి వచ్చిన నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలను ఆయా పాఠశాలలకు సకాలంలో పంపిణీ చేయడం జరిగిందని ఇప్పటివరకు 99 శాతం పుస్తకాల పంపిణీ పూర్తి చేసినట్లు మిగిలిన కొన్ని





పుస్తకాలు మాత్రం తొందరలోనే పాఠశాలకు పంపిణీ చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు, ఇంగ్లీష్ మరియు గణితం సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం తో పాటు తెలుగు పుస్తకాలు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా మానిటరింగ్ అధికారి మహానంది తెలిపారు,

# బహిర్గతం పరిచేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

### సిపిఐ మున్సిపల్ ఫోర్ లీడర్ అజయ్ సారథి రెడ్డి



మానుకోట జిల్లా (**గౌతమ్ న్యూస్** ): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గత తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి వచ్చిన అభివృద్ధి పనుల నిధుల జీవోలు చేపట్టిన పనులు, చెల్లించిన నిధులు సంబంధించిన సమగ్ర చర్చ చేపట్టి సంబంధిత వివరాలను బహిర్గతం పరిచేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక సమావేశం తక్షణమే ఏర్పాటు చేయాలని గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ నోముల రవీందర్ కు వినతి పత్రం ఇచ్చి, డిమాండ్ చేసిన సిపిఐ కౌన్సిలర్ల సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న.

# తెలంగాణలో టిడిపి పునర్వైభవం

### కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ అద్యక్షులు



మాలకోట జిల్లా (**గౌతమ్ న్యూస్** ): ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు దేశం పార్టీ అఖండ విజయం సాదించి ఈరోజు ముఖ్య మంత్రి బాద్యతలు చెపట్టిన నారా చంద్రబాబు నాయుడుకి కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ అద్యక్షులు మహబూబాబాద్ శుభాకాంక్షలు తెలియ జెసారు. గురువారం పార్టీ ఆఫీస్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో రామచందర్ రావు మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ లో తెలంగాణ టిడిపి ముఖ్యనేతల సమావేశంలో నారా చంద్రబాబు మాట్లాడిన తెలుగు దేశం పార్టీ తెలంగాణ గడ్డ మీద పుట్టిన పార్టీ అని, హైదరాబాద్ మరియు గ్రామాల్లో టిడిపి చెసిన అభివృద్ధే ఇప్పటికి కనబడుతుందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ లో జగన్ సైకో ప్రభుత్వాన్ని గద్దెదించుటలో నిమగ్నమై ఉన్నందున తెలంగాణలో పార్టీ పై దృష్టి సారించలెకపోయామని, త్వరలో ఖాళీగా ఉన్న రాష్ట్ర అధ్యక్షుడిని నియమించి, పార్టీని గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పునఃనిర్మించి, స్థానిక ఎన్నికల్లో పోటి చెద్దామని హమి ఇచ్చారని తెలిపారు. తెలుగు దేశం పార్టీ గత 20 సం.ల నుండి తెలంగాణలో అదికారంలో లెకున్న నాయకులు మాత్రమే పార్టీని వీడిన, కార్యకర్తలు చెక్కు చెదరకుండ ఉన్నారని, గత ఎన్నికలకు ముందు ఏపీ లో సైకో జగన్ చంద్రబాబు నాయుడు మీద అక్ర కేసులు పెట్టి 53 రోజలు జైల్లో పెట్టితె తెలంగాణలో పార్టీలకు అతీతంగా ప్రజలు నిరసన తెలిపి చంద్రబాబు కి సంఘీబావం ప్రకటించారని తెలిపారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీలో లెకున్న, పార్టీల గెలుపు ఓటమిల్లో టిడిపి క్రియాశీలంగా మారిందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో టిడిపి అఖండ విజయంతో తెలంగాణలో కూడ పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజంతో ఉన్నారని, ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ పరిదిలోని 7 నియెజక వర్గాల్లో కోన్ని ప్రత్యేక పరిస్థితిలో పార్టీని వీడిన వారు తిరిగి పార్టీలోకి రావాలని, వారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని పిలుపు నిచ్చారు.

# జిల్లా కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు కార్యకర్తలు

### బయ్యారం ఉక్కు ఉద్యమకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆకుల రాజు



మానుకోట జిల్లా (**గౌతమ్ న్యూస్** ): ఆంధ్రప్రదేశ్ విభజన ఉమ్మడి హక్కు చట్టం 2014 ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ వాముపక్ష పార్టీల ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన చలో కలెక్టరేట్ సందర్భంగా అక్రమంగా వామపక్ష నేతల కార్యకర్తలపై లాఠీచార్జీ చేసి, అక్రమ కేసులు అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పెట్టిన నేపథ్యంలో గురువారం వామపక్ష పార్టీల నేతలు కార్యకర్తలు మహబూబాబాద్ జిల్లా కోర్టుకు హాజరైనారు. ఈ సందర్భంగా బి.విజయసారథి, ఆకుల రాజులు మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తకుండా విభజన చట్టంలో హామీని నెరవేర్చలేదన్నారు బిజెపిపై బీఆర్ఎస్, కెసిఆర్ పై మోడీ మీరంటే మీరు చేయాలని పదేళ్ల కాలంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం పట్టించుకోలేదన్నారు. బిజెపి ఎంపీలు కనీసం పార్లమెంట్ లో బయ్యారం ఉక్కు పై మాట్లాడలేదని అన్నారు. ఆందోళన నిర్వహించిన వామపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించారన్నారు. వెంటనే వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేంద్రంతో మాట్లాడి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించేందుకు కృషి చేయాలని అన్నారు. హాజరైన వారిలో వామపక్ష నేతలు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, పెరుగు కుమార్, రేష పల్లి నవీన్, సమ్మెట రాజమౌళి, సామ పాపయ్య, వరిపెల్లి వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, పోగుల శ్రీనివాస్, చొప్పరి శేఖర్, మేక వీరన్న, తండ మాధవి, కనకం, పద్మ ఉన్నారు.


# ఎగువన కురుస్తున్న వర్షాలు కృష్ణ తుంగభద్రలో నీటి జలకళ

## మరమ్మతులకు నోచుకోని కాలువలు





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): ఎగువన కురుస్తున్న వర్షాల వల్ల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని తుంగభద్ర ,జూరాల ప్రాజెక్టులకు వర్షపు నీరు వచ్చి చేరుకుంటుంది, ఇంతకాలం ప్రాజెక్టులు నదులు బీటలు బారిన నదులలో నీరు వచ్చి చేరడంతో జలకల సంతరించుకున్నది, నైరుతి రాకతో ఎగువన కర్ణాటక రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల దిగువకు నీరు ప్రవహిస్తుంది సోమశిల కృష్ణానది తో పాటు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు తుంగభద్ర ప్రాజెక్టులో నీటి స్థాయి రోజురోజుకు పెరుగుతుందని భారీ సాగునీటి ప్రాజెక్టు అధికారులు తెలిపారు, జూరాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 9.68 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.94 టీఎంసీలు నీరు ప్రాజెక్టుల్లో ఉన్నట్లు జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు, 7,121 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వస్తున్నట్లు కొల్లాపూర్ సమీపంలోని కృష్ణానది ఒడ్డున సప్త నదుల సంగమేశ్వర దేవాలయం వద్ద నీటి ప్రవాహం పెరిగింది, గత ఐదు రోజుల నుంచి కర్ణాటక రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాలమూరు జిల్లాలోని తుంగభద్ర, కృష్ణ నది లో నీటి ప్రవాహం పెరుగుతుంది , వర్షాలు ఈసారి సకాలంలో రావడం వల్ల ఖరీఫ్ సీజన్ లో రైతంగం కోటి ఆశలతో వ్యవసాయానికి సిద్ధమవుతున్నారు, ప్రాజెక్టుల్లో వరదనీరు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశాలు ఉన్నప్పటికీ రైతాంగానికి సాగునీరు అందించేందుకు సాగునీటి ప్రాజెక్టు అధికారులు వర్షాకాలం సమీపిస్తున్నప్పటికీ నేటిపారుదల శాఖ తీరు ప్రశ్నార్థకంగా మారింది ఆయకట్టుకు సాగునీరు అందించే కాల్వల మరమ్మతుల కు నోచుకోవడం లేదు,గత కొన్ని సంవత్సరాల నుంచి



కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, భీమా నెట్టెంపాడు, కోయిల సాగర్, జూరాల ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు సాగునీరు సరఫరా అందించడానికి నిర్మించిన డిస్ట్రిబ్యూటర్ కెనాల్, రిడ్జ్ కెనాల్, మెయిన్ కెనాల్ లో చెత్త కంప చెట్లు స్టిల్ , వండ్రు మట్టి పేరుకపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు, కెనాల్ కాల్వల్లో సిమెంటు కాంక్రీట్ పనులు చేపట్టకపోవడం దశాబ్దాల కాలం నుంచి ప్రాజెక్టులు నిర్మించి చేతులు దులుపుకున్న భారీ సాగునీటి ప్రాజెక్టు అధికారులు కెనాల్ ల లో మరమ్మతులు చేపట్టకపోవడం కెనాల్




చుట్టుముట్టు లైనింగ్ పనులు చేపట్టకపోవడం కాలువల్లో సిమెంట్ కాంక్రీట్ పనులు తోపాటు వండ్రు మట్టి ముండ్లపదలు పెరిగి కాలువల శిథిలావస్థకు చేరుకున్నాయి దీనితోపాటు కెనాల్ చుట్టుముట్టు అక్కడక్కడ బ్రాంచ్ కాలువలు వంతెనలు కూలిపోయే ప్రమాదాలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు, ప్రాజెక్టుల



కింద రిజర్వాయర్ల కింద సాగునీరు అందించే ప్రధాన కాలువలు డిస్ట్రిబ్యూటర్ కాలువలు మరమ్మతులకు నోచుకోకపోవడం ఆధునికరణ పనులు చేపట్టకపోవడం రిజర్వాయర్ లోని నీరు రైతుల పొలాలకు అందకుండా వృధాగా పోతుందని రైతులు అంటున్నారు, తూముల మరమతులతో పాటు రిజర్వాయర్లో మరమతులు కాలువల మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల రైతాంగానికి ప్రతిసారి ఖరీఫ్, యాసంగి సీజన్ లో సాగునీటి కష్టాలు తప్పడం లేదు ప్రభుత్వం చిత్తశుద్ధితోనా ప్రాజెక్టుల కింద రిజర్వాయర్ల కింద నిర్మించిన డిస్ట్రిబ్యూటర్ కెనాల్ నిర్మాణ పనులు ఆధునికరణ పనులు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు, వర్షాకాలం ప్రారంభం కాకముందే ఈ పనులు చేపట్టాల్సిన సాగునీటి ప్రాజెక్టు అధికారులు నిర్లక్ష్యం వల్ల ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని నాణ్యత లేని పనులు చేపట్టడం వల్ల ప్రాజెక్టుల కింద కెనాలు గండ్లు పడి నీరు రైతులకు అందడం లేదని విమర్శలు వస్తున్నాయి,

# సింగరేణి లో మంజూరై టెండర్స్ పిలిచి కాలయాపన జరుగుతున్న తారు రోడ్లు , డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టాలి

### సింగరేణి జిఎం కి వినతి పత్రం అందించిన సిపిఐ కౌన్సిలర్ల బృందం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం (సింగరేణి ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరం మున్సిపాలిటీ పరిధి లో సింగరేణి ఆధ్వర్యంలో తారు రోడ్లకి డ్రైనేజీలకి టెండర్లు పిలిచి జాప్యం జరుగుతున్న పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఐ కౌన్సిలర్ల ప్రతినిధి బృందం సింగరేణి జిఎం షాలెం రాజ్ కు వినూత్నపత్రాన్ని అందించారు. గురువారం స్థానిక రుద్రంపూర్ జిఎం ఆఫీసులో వినోద్ పత్రం అందించిన అనంతరం ఈ సందర్భంగా వారు జీఎంకు వివరిస్తూ రామవరం ప్రాంతంలో తారు రోడ్ల నిర్మాణానికి సుమారు కోటి 30 లక్షలు రూపాయలు కేటాయించి టెండర్లు పిలిచి రెండు సంవత్సరాలు దాటుతున్నప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించడం లేదని ,తక్షణమే పాత టెండర్లను రద్దుచేసి కొత్త టెండర్లను పిలిచి తారు రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ ఎప్పుడో వేసిన తారు రోడ్లు గుంటలమయంగా మారి కార్మిక ప్రాంత ప్రజలు, పాదచారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారికి వివరించారు. అలాగే నెహ్రూబస్తీ, నాగయ్య గడ్డ ,పంజాబ్ గడ్డ ,వనం దాస్ గడ్డ తదితర ప్రాంతాల్లో సింగరేణి క్వార్టర్ లో నీళ్లు బయటకు పోయే సైడ్ డ్రైనేజీలు లేక కార్మికులు ఇంట్లోనే ఇంకుడు గుంటలు తీసుకొని మురికి వాసనతో జీవనం కొనసాగిస్తున్నారని జిఎం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం కాలువలకు కూడా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించక సైడ్ డ్రైనేజీల నిర్మాణం జరగలేదని తక్షణమే సైడ్ కాలువల నిర్మాణానికి టెండర్స్ పిలిసి కాలువల నిర్మాణం చేపట్టాలని ,అలాగే రామవరం ప్రాంతంలోని శిథిలావస్థలో ఉన్న సింగరేణి కాలువల మరమ్మతులు చేపట్టాలని ఈ సందర్భంగా వారు జిఎం కి వివరించారు ..అలాగే అంబేద్కర్ చమన్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యానికి దోహదపడాలని కోరారు .అలాగే గత 14 సంవత్సరాల క్రితం ఏరియా నుండి తరలించబడ్డ బాధితులకు నాగయ్య గడ్డ రాజీవ్ గాంధీ కాలనీలో గృహాలు ఏర్పాటు చేసుకున్న గృహవాసులకు సింగరేణి మంచినీళ్లు అందించి వారిని ఆదుకోవాలని జిఎం సోలెం రాజుకి విజ్ఞప్తి చేశారు . దీనిపై స్పందించిన జిఎం సంబంధిత సమస్యలను పరిశీలించి తక్షణమే సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారని తెలిపారు .జిఎం కి వినతి పత్రం ఇచ్చిన వారిలో 8, 10 ,11 వ వార్డుల కౌన్సిలర్లు కంచర్ల జములయ్య ,మునిగడప పద్మ, భూక్య శ్రీనివాస్ ,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేయాలి



ఏటూరునాగారం (ములుగు)(**గౌతమ్ న్యూస్** ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి.వర్షాకాలంలో అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి. మంచి నీరు కలుషితం కాకుండా చూడాలి. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి. వ్యాధుల నియంత్రణకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ములుగు జిల్లా లో భవిష్యత్తులో ముంపునకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలను, రూపొందించాలని పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి షభరిష్, ఐటిడిఏ పీ. ఓ. చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్పి ఏటూరు నాగారం మహేష్ బి గితే,డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వరద సంసిద్ధత, వరద ముంపు నివారణకు చర్యలు, అభివృద్ధి పనులు తదితర అంశాలపై



సంబంధిత అధికారులతో పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కూలంకశంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి కాలం లో గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు అందించడానికి అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. వర్షకాలంలో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గతంలో జిల్లా లో ముంపునకు గురై ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారో అలాంటి సమస్య తిరిగి పునరావృతం కాకుండా చూడాలని, ఎన్నికల నేపధ్యం లో మూడు నెలల సమయం వృధాగా పోయిందని, వర్షాకాల సందర్భం గా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వరదలు సంభవించే క్రమం లో ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నీరు నిల్వ ఉండకుండా ఏదో ఒక మార్గం గుండా బయటకువెల్లిపోయేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే వరద నీటిని దారి మళ్ళించే విధంగా సాంకేతికంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆయా విభాగాల ఉన్నతాధికారుల తో సంప్రదించాలని అన్నారు. జిల్లాలో వరదల నేపథ్యంలో ఏర్పడ్డ పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ప్రభుత్వం నుండి నిధులను తీసుకురావడాని కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ప్రత్యేక అధికారులు గ్రామాలలో పర్యటిస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. పనులలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వరదల సమయంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షా కాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అధికారులు సిద్ధం చేసే ప్రణాళికలు,అంచనా పనులు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ఉండాలని అన్నారు. వర్షాకాలం లో త్రాగునీరు కలుషితం కాకుండా అధికారులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. వైద్యాధికారులు వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మారుమూల మండలాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగా, సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మాతా శిశు మరణాలు, చిన్నపిల్లల్లో వచ్చే రక్తహీనత సమస్యలు, టీబి, అంటు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి అధికారంలో అడిగి తెలుసుకుని, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించి పనులు పూర్తి కాకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్నాయని దృష్టికి వచ్చాయని పనులు వెంటనే పూర్తి చేయాలని లేకుంటే కాంట్రాక్టర్ లను తొలగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపద్యం లో గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించాలని ,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని ,ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయం లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, వరదల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అన్నారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని వరద ముంపునకు గురికాకుండా ఏలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో, గతం లో 2023 సం.లో వరద ముంపును ఎదుర్కొనడానికి ఎలాంటి చర్యలు చేపట్టడం జరిగిందో పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఇరిగేషన్, నేషనల్ హై వే, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఎలక్ట్రిసిటీ, ఇంజనీరింగ్ అధికారులు,9 మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్నూర మండల దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ అందజేసిన శివ శంకర్ రావు



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్ ): ఏప్రిల్ నెలలో హత్నూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు స్లాట్ బుక్ చేయించి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సదరం క్యాంపుకు తీసుకెళ్లిన వారిలో ఈరోజు సిరిపురం గ్రామానికి చెందిన సంగన్న గారి వీర గౌడ్ కు వికలాంగుల ధ్రువపత్రాలను సంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శివశంకర్ రావు అందజేశారు. ఏప్రిల్ నెలలో హత్నూర మండలంలో చేపట్టిన దివ్యాంగుల సదరం క్యాంపు 12 మందికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అందులో వివిధ గ్రామాలకు చెందిన 8 మందికి ఈరోజు ఇవ్వడం జరిగిందని అన్నారు. ధృవపత్రాలు పొందిన వారికి పెన్షన్ రావడం వల్ల వారికి ప్రతి నెల నెల మందుల ఖర్చులకోసం ఎవ్వరి పైన ఆధారపడకుండా వారే తెచ్చుకునే సౌలభ్యం లభించిందన్నారు. దివ్యాంగులకు సేవ చేయడం జీవితంలో ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు.వారు ఇచ్చే దీవెనలు, ఆశీస్సులు మరింత రెట్టింపుతో ముందుకు సాగడానికి ఉపయోగపడుతుందని. సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ మాట్లాడుతూ దివ్యాంగుల కష్టాన్ని చూడలేక శివశంకర్ రావు దృష్టికి తీసుకెళ్లగా వారు దగ్గరుండి సర్టిఫికెట్ ఇప్పించారన్నారు. శివ శంకర్ రావు కు వ్యాంగుల కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మచ్చ నరేందర్, వెంకట్ రెడ్డి, నరోత్తం రెడ్డి నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కు తీర్చుకున్న వర కుమార్



నందిగామ (గౌతమ్ న్యూస్ ): తంగిరాల సౌమ్య భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా నందిగామ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మార్కపూడి వర కుమార్ విజయవాడ సిటీ లో ఉన్న అనాథలకు అన్నదాన కార్యక్రమం చేశారు గుణదల,రైల్వే స్టేషన్,బెంజి సర్కిల్,బస్ స్టాండ్ పరిదిలో ఉన్న భిక్షాటన చేసేవాళ్ళు అందరకి అన్నదానం చేసి అనంతరం సౌమ్య ఆయురారోగ్యాలు కలగాలి అని గుణదల మేరమాత వద్ద కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నరు

# కబ్జాకు గురవుతున్న రోడ్డుని కాపాడాలి

## తహసిల్దార్/ ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు



అన్నపురెడ్డిపల్లి (గౌతమ్ న్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలో చాకలి హుస్సేన్ ఇంటి ముందు నుంచి ఉన్న రోడ్డుకు మంజూరైన సిసి రోడ్ పనులను కొనసాగించాలని మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి తహసీల్దార్, ఎంపీడీవో కు మండల రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షురాలు సాలికొల్ల శివకుమారి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ రాంబాబు, చిటికెన ముసలయ్యలు పాల్గొని మాట్లాడుతూ..రోడ్డు పనులు కొనసాగించే వరకు పోరాటానికి మద్దతుగా ఉంటామని తెలిపారు. అధికారులు పనులు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చాకలి హుస్సేన్ మాట్లాడుతూ..గత 10 సంవత్సరాల క్రితమే మా ఇంటి ముందు గ్రావెల్ రోడ్డు పంచాయతీ వారు రెండు దఫాలు పోశారన్నారు. మిరియాల రాఘవయ్య ఫ్లాట్ స్థలాన్ని మా గ్రామానికి చెందిన బోయినపల్లి సాంబయ్య అనే వ్యక్తి కొనుగోలు చేసి పంచాయతీ అనుమతులు లేకుండానే గ్రావెల్ రోడ్ కబ్జా చేసి ఇంటి చుట్టు కంచె కట్టాడన్నారు. ఇటీవల రెండు నెలల క్రితం మా బజారుకు గ్రామపంచాయతీ నుంచి సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వెంకటేశ్వర్లు, యాదగిరి, బిక్షం , ఇలప్రోలు వీర రాఘవులు, సత్యం. నాగభూషణం, రామ్మూర్తి, లక్ష్మయ్య, తాటికొండ రాజు, రాజమండ్రి వెంకటేశ్వర్లు, రాజమండ్రి రాంబాబు. రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ బస్టాండ్ స్థల పరిశీలన చేసిన మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: గురువారం ములుగు జిల్లా కేంద్రం లోని బస్టాండ్ ను పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా ములుగు బస్టాండ్ ను మోడల్ బస్టాండ్ గా పునర్మించుటకు స్థలాన్ని పరిశిలించారు. బస్టాండ్ పరిసరాలల్లో ప్రభుత్వ భూమిని సర్వే నిర్వహించి వాటి వివరాలను త్వరితగతిన అందించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, ములుగు తహశీల్దారు విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.





# ఎల్ ఎస్ ఎన్ ఓ బి కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



టేకులపల్లి (గౌతమ్ న్యూస్ ): ఎల్ ఎస్ ఎన్ ఓ బిలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు హెల్పర్స్. ఆపరేటర్లు .బ్లాస్టింగ్ మరియు వివిధ సెక్షన్ లో పనిచేస్తున్న కార్మికులకు పదో తారీకు లోపు వేతనాలు ఇవ్వాలని 8 గంటల పనిని అమలు చేయాలని. పిఎఫ్ .సేఫ్టీ ఇంకా వివిధ సమస్యలను పరిష్కరించాలని ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కార్మికులు సంతకాల సేకరణ నిర్వహించారు ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి .ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఆందోళన నిర్వహించి సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించామని అన్నారు.ఆ ఆందోళన ఫలితంగా 12 గంటల పని స్థానంలో టైర్ సెక్షన్ వివిధ విభాగాల కార్మికులకు ఎనిమిది గంటల పని వర్తింప చేస్తున్నారని .మిగతా సమస్యలు అలానే అపరిష్కరణంగా ఉన్నాయని అన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డ్రైవర్లకు . వివిధ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని మరియు సేఫ్టీ రూల్స్ అమలు చేయాలని కండిషన్ లో ఉన్న బండ్ల ను నడపాలని .పెట్రోల్ అలవెన్స్ పెంచాలని బ్లాస్టింగ్ కార్మికులకు బెల్లం ఇవ్వాలని అదేవిధంగా రెడ్ టీ షర్ట్స్ ఇవ్వాలని తదితర డిమాండ్ పరిష్కరించాలని అన్నారు. లేని యెడల ఐఎఫ్టియు ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఎన్ కార్మికులు. వీరన్న ,లక్ష్మయ్య ,శ్రీను ,చారి, రాందాస్,నవీన్,అనిల్,సాగర్, ఆరిఫ్,కిసాన్ తదితరులు పాల్గొన్నారు .

# పెరిగిన ఉల్లిగడ్డ ,టమాటా ,ధరలు దడ పుట్టిస్తున్న ధరలుప్రజల ఆందోళన!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): ప్రతినిత్యం కూరలలో ఉపయోగించే ఉల్లిగడ్డ, టమాట ధరలు ఆకాశాన్ని చూపిస్తున్నాయి, ఏ వంట చేసిన తప్పకుండా కూరగాయలతో పాటు ఆకుకూరల వంటల్లో మరియు ఇతర ఏ కూర చేయాలన్న మహిళలకు ఇంట్లో తప్పకుండా టమాట, ఉల్లిగడ్డ ఉండాల్సిందే అలాంటి ముఖ్యమైన టమాటా ఉల్లిగడ్డ ధరలు సామాన్య ప్రజలకు అందరి దూరంలో ఆకాశాన్ని చుక్కలు చూపిస్తున్నాయి, ప్రస్తుతం మార్కెట్లో మిగతా కూరగాయల ధరల కంటే టమాటా ఉల్లిగడ్డ ధర విపరీతంగా పెరిగింది, కేజీ టమాట 80 రూపాయలు వరకు ధర పలుకుతుంది, అదేవిధంగా ? 30 రూపాయలు ఉన్న ఉల్లిగడ్డ 40 నుంచి 50 రూపాయల వరకు ధర పలుకుతుంది, ఈ విధంగా ముఖ్యమైన ఉల్లిగడ్డ టమాట ప్రతి మానవుడు ప్రతినిత్యం ఉపయోగించే ఆహారపు వస్తువుగా ఎంతో ప్రాముఖ్యత ఉన్నప్పటికీ అలాంటి ముఖ్యమైన కూరగాయల లో రుచి కోసం వేసుకోవడానికి ఉపయోగించే ఈ ధరలు అమాంతం పెరగడంతో సామాన్య ప్రజల నడ్డి విరిగింది, రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలు కూలి కాయ కష్టం ప్రతిరోజు శ్రమ దోపిడి చేసి కాయ కష్టం చేసినప్పటికీ తినడానికి పోతే తిండి లేదు అమ్మడానికి పోతే అడవి లేదు అన్న చందంగా పేద ప్రజల దుస్థితి దయనీయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు, పరిస్థితులకు అనుకూలంగా వర్షాభావ పరిస్థితులు ఇటీవల అకాల వర్షాల వల్ల ఉల్లిగడ్డ టమాటా ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్లో దిగుమతి తగ్గిపోవడం వల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారస్తులు అంటున్నారు, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసమర్థత వలనే కూరగాయలు ఆకుకూరల ధరలతో పాటు కిరాణం షాపుల్లో పప్పు ఉప్పు నూనె ధరలు కూడా మళ్లీ పోతున్నాయని ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ప్రభుత్వాలు ధరలను అదుపు చేయవలసిన బాధ్యత ఉన్నప్పటికీ ప్రభుత్వాల అసమర్థత వలనే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు, ఉల్లిగడ్డ టమాటా ధరతో పాటు పచ్చిమిరపకాయలు, క్యాప్సికం, ఆకుకూరలు ధరలు దడ పుట్టిస్తున్నాయని ప్రజలు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా పెరుగుతున్న ధరలను అరికట్టాలని పెరిగిన టమాట ,ఉల్లి ధరను తగ్గించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు



# రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న రాష్ట ప్రభుత్వం


## నకిలీ విత్తనాలను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం ప్రగతిశీల అఖిలభారత రైతు సంఘం ఏఐపికేస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చంద్రన్న

మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్ ): తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ రైతాంగానికి అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ప్రగతిశీల అఖిలభారత రైతు సంఘం, ఏఐపికేస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ లెనిన్ కు ప్రతినిధి బృందం వినతిపత్రం ఇచ్చింది. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను అందించడంలో తగిన శ్రద్ధ రాష్ట్ర ప్రభుత్వం చూపలేదు అన్నారు. ఫలితంగా టన్నులకొద్దీ విత్తనాలు తనిఖీల్లో బయటపడ్డాయని పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన విత్తన కంపెనీలను నియంత్రించలేదని అన్నారు. విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్న విత్తన డీలర్స్, దళారీలు, అనధికార షాపుల యజమానులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై పిడి యాక్ట్ లాంటి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చంద్రన్న డిమాండ్ చేశారు. రెండు లక్షల రైతాంగానికి వెంటనే అమలు చేసి కొత్త రుణాలు యుద్ధ ప్రాతిపదికను అందించాలని అన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నియమం ప్రకారం వివిధ వాణిజ్య బ్యాంకులు రైతులకు 11% అప్పులు ఇవ్వాలన్నారు. ఆహార పంటలకు ఎకరాకు 30,000, వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని అన్నారు. రకరకాల కారణాలతో బ్యాంకులు రైతులకు అప్పులు ఇవ్వక అధిక వడ్డీకి ప్రైవేటు వ్యాపారుల దగ్గర తెచ్చుకుంటున్న రైతులు పంటలు సరిగా రాక అప్పులు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడటం వలసలు పోవడం లాంటి సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. రైతులకు సాగు కోసం అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్న వారిపై ఆర్.ఆర్ చట్టం ప్రయోగించాలని అన్నారు. విత్తన కుంభకోణాలను జ్యుడీషియల్ విచారణ జరిపి దోక్షులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రగతి శీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్కూరు జగ్గన్న, సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంద జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి లు మాట్లాడుతూ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం రైతు పంటకు గిట్టుబాటు ధరలు నిర్ణయించి ముందే ప్రకటించాలని అన్నారు. గత ప్రభుత్వాలు స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చేయలేమని చేతులెత్తేసిన విషయాన్ని రైతాంగం గమనించాలని నేటి పాలకులు ఎం.ఎస్ స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ పకడ్బందీగా అమలు చేయటం కోసం డిమాండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) జిల్లా నాయకులు ముజంపల్లి వీరన్న బిల్లా కంటి సూర్యం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఉమాగాని సత్యం, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి కె భాస్కర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు పైండ్ల యాకయ్య, పల్లెల పాపారావు ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందాల రంగయ్య, ఇరుగు అనిల్, దొడ్డ రాజు, ఆలకుంట్ల కొమరయ్య, తుపాకుల వెంకన్న, వీరబోయిన సైదులు, గుగులోతు బిక్షం, ఎండి మౌలానా, వీరన్న తదితరులు పాల్గొన్నారు. స్పందించిన అదనపు కలెక్టర్ మీ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు.



# కనుమరుగవుతున్న చెరువులు కుంటలు

## చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం




ఏటూరు నాగారం (గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ఏటూర్ నాగారం పరిధిలోని ఏరియాలోకి అక్రమ వలసలు పెరిగి రోజురోజుకు అవి అధికమై, ఇక్కడి ప్రజల బ్రతుకులు ఆగమ్య గోచరంగా తయారై భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాలలో ఒక్కప్పుడు కుంటలు.చెరువులు.ఉండేవి అని విద్యార్థులు పాఠ్య పుస్తకాలలో మరియు. మ్యూజియంలలో చూసే పరిస్థితులు రానున్నాయని గ్రామీణ ప్రాంత ప్రజలు. ఆయకట్టు రైతులు. పలు ప్రజా సంఘాల నాయకులు. వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాలలోకి యదేచ్చగా, స్వేచ్ఛగా ఏజెన్సీలోకి అక్రమంగా వలస వచ్చిన వారు చొరబడి అమాయకుల భూములను కొనుగోలు చేస్తూ, లాక్కుంటూ, కబ్జాలు చేస్తూ మొత్తం గ్రామీణ ప్రాంతాలలో కబ్జా చేసే పరిస్థితికి వచ్చారూ, ఈ పరిస్థితికి కారణం అధికారుల యొక్క తీవ్రమైన నిర్లక్ష్యం, ప్రభుత్వాల ఉదాసీనతే కారణమని ప్రజలు ఆరోపిస్తునారు. షెడ్యూల్ ఏరియాను పరిపాలించాల్సిన, గిరిజనుల బ్రతుకులు వారి చట్టాలు, హక్కులను కాపాడాల్సిన రాష్ట్ర గవర్నర్ కనీసం గ్రామీణ ప్రాంతాలలో ఏం జరుగుతున్నది అని అదికారులు ఆరా తీయకపోవడం, సమీక్ష జరుపకపోవడం, సందర్శించకపోవడం అత్యంత బాధ కలిగిస్తున్నదని పలువురి ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్రంలో కుంటలు చెరువులు , కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని తక్షణమే ర వలసలను కట్టడి చేయించి వారు కబ్జా చేసిన చెరువు శిఖం భూములను కుంటలను స్వాధీనం చేసుకొని తిరిగి వాటిని పునర్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరగకుండా కొంతమంది సంఘాల ముసుగులో మాఫియాగా ఏర్పడి అభివృద్ధికి అడ్డుపడుతూ భూకబ్జాలు దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ భౌతిక దాడులకు దిగుతున్నారని పలువు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి చేయడానికి, చట్టాలను, హక్కులను, స్వేచ్ఛను,సాంస్కృతి సాంప్రదాయాలను, అస్తిత్వాన్ని ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు, అక్రమ వ్యాపారాలు చేస్తున్నారూ ప్రభుత్వ భూములు. కుంటలు. చెరువులు. కబ్జాలకు పాల్పడుతున్న వారు వలసవాదులు. పలు శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారే అధికంగా ఉన్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఒత్తిళ్లకు తలొగ్గి అట్టి భూములను స్వాధీనం చేసుకోవడం లేదని, సంఘాల ముసుగులలో భూ కబ్జాలకు పాల్పడి. వలసలను ప్రోత్సహిస్తూ విలువైన ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతున్నారని ఇలాంటి వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఆకుల వారి ఘనపురం రెవెన్యూ భూమి సర్వే నెంబర్: 209 లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఇళ్లను అక్రమంగా నిర్మించారూ కుంటలు చెరువులు శిఖం భూమిని పంచనామ చేసి ఖాళీ చేపించి ప్రభుత్వానికి స్వాధీన పరచాలనీ ప్రజలు కోరుతున్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు తీవ్ర ఉదాసీనతతో నిర్లక్ష్యంతో చోద్యం చూస్తున్నారని గ్రామీణ ప్రాంత ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇట్టి విషయంలో స్థానిక మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ స్పందించి కబ్జాకు పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగులు కబ్జాదారులపై తక్షణమే అట్టి భూమిలో నుండి ఖాళీ చేయించి కుంటలు చెరువులు శిఖం భూములను కాపాడాలని పలువురు గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం పనిచేస్తున్నారు. అన్నారు. భూకబ్జాదారులకు నామమాత్రంగా నోటీసులు అందజేసి. చేతులు దులుపుకుంటున్నారని. భూకబ్జా దారుల నుండి ముడుపులు తీసుకుంటూ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

# నకిలీ సంతకాలతో వివోఏ చేతివాటం

నల్లబెల్లి(గౌతమ్ న్యూస్ ): రుద్రమదేవి మహిళా పొదుపు వివో ఏ అక్రమాలకు పాల్పడుతూ సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేసి బ్యాంకు సీసీఎల్ రుణాలు తీసుకున్న సంఘటన మూడు చెక్కలపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది సంఘం సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మూడు చెక్కలపల్లిలో రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం లో 11 మంది సభ్యులు ఉన్నారు ఆర్థిక అవసరాల మేరకు వారు 2022 సెప్టెంబర్ లో రూ.10 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకున్నారు. బ్యాంకు వాయిదాలను సకాలంలో చెల్లిస్తున్నారు ఈ క్రమంలో సంఘం అధ్యక్షురాలు మూల స్వప్న, సభ్యురాలు ఉన్న కోమల, అక్రమాలకు పాల్పడ్డారు రూ .75 వేల చొప్పున సీసీఎల్ రుణం తీసుకున్నారు ఆ తర్వాత 2023 ఆగస్టులో సభ్యుల తీర్మానం మేరకు రెహానా, రజియా , రూ 1, లక్ష చొప్పున బ్యాంకు రుణం తీసుకున్నారు ఫోర్జరీ సంతకాలతో సిసిఎల్ రుణాలు పొందిన మూల స్వప్న పున్నాం కోమల సభ్యుల తీర్మానంతో రుణం పొందిన రెహానా, రజియా ,కొంతకాలంగా బ్యాంకు వాయిదాలు చెల్లించడం లేదు దీంతో బ్యాంకు అధికారులు సంఘంలోని 11 మంది సభ్యుల ఖాతాల లావాదేవీలను నిలిపివేశారు .సంఘం కార్యదర్శి పరుపాటి మంజుల బ్యాంకు ఖాతాలో మొక్కజొన్నల డబ్బులు ఉపాధి హామీ పని వేతనం డబ్బులు జమయ్యాయి ఈ డబ్బులు తీసుకునేందుకు ప్రయత్నించగా అధికారులు బ్యాంకు ఖాతా లావాదేవీలను నిలిపి చేస్తున్నట్లు తెలుసుకకుంది సంఘంలోని నలుగురు సభ్యులు తీసుకున్న అప్పు వాయిదాలను చెల్లించకపోవడంతో లావాదేవీలను నిలిపివేస్తున్నట్లు బ్యాంకు అధికారులు ఆమెకు తెలియజేశారు ఈ విషయమై వివోఏ గారిని నిలదీయడంతో సంఘం సభ్యుల తీర్మానం మేరకే రుణాలు ఇచ్చామని బుకాయించింది స్వప్న కోమలకు బ్యాంకు రుణాలు మంజూరు కోసం సంఘంలో తీర్మానం చేయలేదు కదా అని ప్రశ్నించారు. ఫోర్జరీ సంతకాలతో వారిద్దరికీ రుణాలు ఎందుకు మంజూరు చేసావని నిలదీశారు. పరుపాటి మంజుల రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం కార్యదర్శి మాట్లాడుతూ... ఫోర్జరీ సంతకాలతో స్వప్న కోమల రుణాలు పొందారు ఫోర్జరీ సంతకాలతో రుణాల మంజూరు చేయించిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి రుణాలు తీసుకున్న వారు బ్యాంకు వాయిదాలు సకాలంలో చెల్లించకపోవడంతో అధికారులు ఖాతాలు లావాదేవీలు నిలిపివేశారు ఈ విషయమై ఉన్నదా అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆమె అన్నారు.

## ఎదురెదురుగా వెళుతున్న రెండు లారీలు ఢీ...



నల్లబెల్లి(**గౌతమ్ న్యూస్ ):** ఎదురెదురుగా వెళుతున్న రెండు లారీలు ఢీకొన్న ఘటన వరంగల్ జిల్లా నర్సంపేట -నల్లబెల్లి మండలాల మధ్య జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం చోటు చేసుకుంది మల్లంపల్లి నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న లారీని ఎదురుగా వచ్చిన మరో లారీ ఢీ కొట్టింది ఈ ఘటనలో డ్రైవర్ ఒకరికి గాయాలయ్యాయి రోడ్డుపై ఈ ప్రమాదం జరగడంతో ఇరువైపులా కొద్దిసేపు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది

## బస్సుల్లో సాధారణ ఛార్జీలు పెరిగాయనడంలో వాస్తవం లేదు



హైదరాబాద్ (**గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) బస్సుల్లో సాధారణ ఛార్జీలు పెరిగాయని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని టీజీఎస్ఆర్టీసీ క్లారిటీ ఇచ్చింది. సాధారణ చార్జీలు యథాతథంగానే ఉన్నాయి. హైవేలపై టోల్ చార్జీలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుందని తెలిపింది. ఆ పెంచిన టోల్ చార్జీల మేరకు టికెట్ లోని టోల్ సెస్ ను సంస్థ సవరించడం జరిగిందని తెలిపింది. ఈ సవరించిన టోల్ సెస్ ఈ నెల 3వ తేదీ నుంచే అమల్లోకి వచ్చింది. టోల్ ప్లాజాలున్న రూట్లలోనే టోల్ సెస్ ను యాజమాన్యం సవరించింది. సాధారణ రూట్లలో టికెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పుల్లేవని టీజీఎస్ఆర్టీసీ పేర్కొంది. టీజీఎస్ఆర్టీసీ సాధారణ బస్ ఛార్జీలను పెంచిందని వాస్తవాలు తెలుసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం మంచిది కాదు. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై పోలీస్ శాఖ సహకారంతో చట్ట ప్రకారం టీజీఎస్ఆర్టీసీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంస్థ పేర్కొంది.

### గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించిన

## మోకుదెబ్బ నాయకులు రమేష్ గౌడ్



వరంగల్(**గౌతమ్ న్యూస్ ):** వరంగల్ జిల్లా ఐలోని మండలం నందనం గ్రామానికి చెందిన గడ్డం అశోక్ గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అశోక్ గౌడ్ ను గురు వారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ అశోక్ గౌడ్ కు ఎక్సయిజ్ శాఖ , బీసీ. కార్పొరేషన్ నుండి ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చుల కొరకు దరఖాస్తు చేయడం జరుగుతుందన్నారు. గత ఆరు నెలలుగా గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చులు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించాలని, కార్పొరేషన్ కు 500 కోట్లు నిధులు కేటాయించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అశోక్ గౌడ్ ను పరామర్శించిన వారిలో కక్కెర్ల మల్లికార్జున్ గౌడ్, దొమ్మటి శ్రీనివాస్, దొమ్మటి రాజు గౌడ్,శంకరయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

### వారికి,గురువులకు,రక్తదాతలకు,మిత్రులకు

## ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

### వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటించాలి




ఖానాపురం(**గౌతమ్ న్యూస్ ):** ప్రజలు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ , అప్రమత్తంగా ఉండాలి అని అజర హాస్పిటల్ డాక్టర్ ప్రశాంత్ అన్నారు. ఖానాపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో అజార హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన గ్రామస్తులకు బిపి, షుగర్,గుండెకు సంబంధించిన వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వ్యాధుల భారిన పడినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ గ్రామస్తులకు సూచించారు నిర్లక్ష్యం చేస్తే ప్రాణాల మీదికి వస్తుందని అప్రమత్తమైతే తొందరగా వ్యాధులను తగ్గించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అజర హాస్పిటల్ ఏరియా మేనేజర్ వడ్డే రాజశేఖర్ నిర్వాహకులు గిరి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కువైట్ అగ్ని ప్రమాద భారతీయ మృతులకు

### పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అశ్రునివాళులు



ఖమ్మం(**గౌతమ్ న్యూస్ ):** ఎడారి దేశం కువైట్ లో భారతీయ కార్మికులు నివాసముండే అపార్ట్మెంట్ నందు జరిగిన అగ్ని ప్రమాదంలో మృతిచెందిన చెందిన 42 మంది భారతీయ మృతులకు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈరోజు గురువారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతీయ మృతులకు కొవ్వొత్తులు వెలిగించి అశ్రు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. కువైట్ లోని మంగాఫ్ లో ఉన్న ఆల్ మంగాఫ్ అనే ఆరంతస్తుల భవనాన్ని ఎన్ బిటీసి కంపెనీ అద్దెకు తీసుకుందని భవనంలో సుమారు 195 మంది కార్మికులు నివసిస్తున్నారని వారిలో ఎక్కువ సంఖ్యలో కేరళ, తమిళనాడు, ఉత్తరాది రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారని తెలిపారు. భవనంలో నివాసముంటున్న కార్మికులంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో బుధవారం తెల్లవారుజామున భవనంలో ఒక్క సారిగా మంటలు చెలరేగడం మాటలతో పాటు పొగ దట్టంగా వ్యాపించడం వలన ఊపిరాడక ఎక్కువ మంది కార్మికులు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపిందని మృతుల్లో 42 మంది భారతీయులు ఉండటం మరింత బాధాకరమైన విషయమన్నారు. అగ్ని ప్రమాద ఘటన మృతుల కుటుంబాలకు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వాలు అన్ని విధాలా సహాయసహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ధుర్గేష్, గోపాల్, గోవర్ధన్ కుటుంబరావు, శైలంద్ర, జానకి రామయ్య, లింగయ్య,, రామనాథం, మూర్తి, వెంకట్ బాబు. మాధవి, కళ తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

### కలెక్టర్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్ల ధర్నా



మానుకోట జిల్లా (**గౌతమ్ న్యూస్ ):** గత అనేక సంవత్సరాలుగా ప్రజానీకానికి వైద్య సేవలు అందిస్తూ, అనుభవాన్ని గడించిన ఆశా వర్కర్లకు మళ్ళీ కొత్తగా ఎగ్జామ్స్ పెట్టాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 33 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని, ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన అనేక రకాల ట్రైనింగులు పొందారని తెలిపారు. రిజిస్టర్లు రాయడం, ఆన్లైన్ పనిచేయడం, ప్రజలకు మందులు అందజేస్తూ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలతో పాటు ప్రజలందరికీ ఆరోగ్య సేవలు క్షేత్రస్థాయిలో అందిస్తున్నారని వివరించారు. కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డు కూడా ప్రకటించిందని గుర్తు చేశారు. ఇన్ని పనులు చేస్తూ ఇంత సీనియార్టీ ఉన్న ఆశాలకు కొత్తగా ఎగ్జామ్స్ పెట్టి వారి జ్ఞాపకశక్తిని మరల నిరూపించుకోమని చెప్పడం సమంజసం కాదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎగ్జామ్స్ నిర్వహించాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా ఆశాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేసిన ఫలితంగా అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రద్దు చేశారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనం లాంటి హామీల అమలుకు పూనుకోవాలే కాని ఆశాలకు కొత్త సమస్యలు తెచ్చి పెట్టడం తగదన్నారు. ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయలుగా ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, ప్రతి నెల రెండవ తేదీన వేతనాలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని, ఇన్సూరెన్స్ 50 లక్షలు, అంత్యక్రియలకి 50 వేలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షలతో పాటు సగం వేతనం పెన్షన్ గా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పనిభారం తగ్గించాలని కోరారు. అనంతరం సూపరింటెండెంట్ కి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పోతుగంటి మల్లయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, ఆశ యూనియన్ జిల్లా నాయకులు ఉపేంద్ర, సుజిత, కాలేశ్వరి, ఆసియా, సునిత, రమ, నిర్మల, జ్యోతి, సంధ్య, పుష్ప, ప్రమీల, రమణ తదితరులు పాల్గొన్నారు.


## చెల్లెలు కళ్యాణ లక్ష్మీ చెక్ డబ్బులు కాజేసేందుకు తల్లిపై కుమారుడు దాడి

### చెక్ బ్యాంకు లో వేసి ఖాతా పుస్తకాన్ని చింపిన వైనం.

### లబో దిబో మంటున్న తల్లి,కూతురు.

### పోలీసులకు పిర్యాదు





బయ్యారం (**గౌతమ్ న్యూస్ ):** కళ్యాణి లక్ష్మి చెక్కును బాధితురాలికి అందకుండా తల్లి పై ,చెల్లిపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేసి చెక్కును బ్యాంకులో జమ చేసి తల్లి చేతిలోని బ్యాంకు ఖాతా పుస్తకాన్ని చించి వేసి అక్కడి నుంచి ఉడాయించిన ఓ కుమారుడు. బాధితులకు న్యాయం చేయాలని వేడుకోలు. వివరాల్లోనికి వెళ్తే బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని వెంకటరాంపురం పరిధిలోని శెట్టి రేణుక, కూతురు శెట్టి సౌజన్యకు గత 15 నెల క్రితం వివాహం జరగగా కళ్యాణ లక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకొని ఈనెల 12న అధికారుల చేత కళ్యాణ లక్ష్మి చెక్కును తీసుకోవడం జరిగింది.దీనిపై కన్నేసిన శెట్టి థామస్ తల్లి నుండి కల్యాణ లక్ష్మి చెక్కును బ్యాంకులో వేసి వాటిని కాజేసేందుకు తల్లిని ఇంటి నుండి బలవంతంగా టు వీలర్ వాహనంపై తీసుకువచ్చే క్రమంలో ఆమె పై దాడి చేసినట్లు శెట్టి రేణుక తెలిపారు. ఎస్ బి ఐ బ్యాంకు బయ్యారం శాఖలో చెక్కును గురువారం డిపాజిట్ చేయు సందర్భంలో బ్యాంకులో కూడా విచక్షణ కోల్పోయి తల్లి పై కుమారుడు దాడి చేసినట్లు తెలిపారు.మా నాన్న శెట్టి రామయ్య చనిపోయాడు.మాకు దిక్కు ఎవరు లేరని,మా అన్న రోజు వేదిస్తూ ఉండేవాడని,మా అమ్మ ఆనారోగ్యంతో బాధపడుతుందని రోధిస్తూ తెలిపారు. విలేకరిని నన్ను ఎవరు ఏమి చేయరని ప్రతి రోజు భయ బ్రాంతులకు గురి చేస్థున్నారని తెలిపారు. మాకు అధికారులు న్యాయం చేయాలని స్థానిక పోలీసు స్టేషన్ లో గురువారం తల్లి ,కూతురు పిర్యాదు చేసినట్లు తెలిపారు. శెట్టి రేణుక బ్యాంకు ఎకౌంటు ఏటిఎమ్ కార్డు కుమారుడు వద్ద ఉన్నాయని వాటిని ఇప్పించి మాకు న్యాయం చేయాలని కోరారు.పిర్యాదు బాదితురాలు శెట్టి రేణుక ఆరోగ్యాన్ని పోలీసు లు గమనించి ఎస్ ఐ తమ సిబ్బందితో ఆమెకు బోజన వసతి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. దీనిపై ఎస్ ఐ ఉపేందర్ వివరణ కోరగా తల్లి, కూతురు పిర్యాదు చేశారని దీనిపై విచారణ జరిపి కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

# జూన్ 14 , వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా..

### రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ స్విమ్మర్ రాజు




వరంగల్ (**గౌతమ్ న్యూస్ ):** గత 19 సంవత్సరాలుగా రక్తదానం పై యువతకు అవగాహన కల్పిస్తున్న బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) తెలంగాణ రాష్ట్రం , వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్ రిజర్వు ( ఏ.ఆర్ ) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా , ఖానాపురం మండలం , రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ). నేను 2005వ సంవత్సరం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్న రోజులలో తేదీ. 28/08/2005 రోజున ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ లో మొట్ట మొదటి సారి రక్తదానం చేయడం జరిగింది. రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడవద్దు. రక్తం దొరకక ఎవరు కూడా చనిపోకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో నేను ఈ రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అనే కార్యక్రమంలో భాగంగా 2005 సంవత్సరం నుండి నేను ఇప్పటి వరకు 34సార్లు ( ఓ పాజిటివ్ ) రక్తదానం చేయడం జరిగింది. 2005 సంవత్సరం నుండి తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక , ఢిల్లీ , హర్యానా 5 రాష్ట్రాలలో వాట్సాప్ , ట్విట్టర్ , టెలిగ్రామ్ , ఇంస్టాగ్రామ్ , ఫేస్బుక్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యక్షంగా , పరోక్షంగా 1,00,000 మందికి పైగా యువతకు రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. గత 19 సంవత్సరాలుగా వివిధ అత్యవసర సమయంలో ఉన్న 17,308 మందికి , రక్తదాతల సహకారం తో ఉచితంగా రక్తాన్ని అందించడం జరిగింది. అత్యవసరంలో ఉన్న వారి కోసం మరియు గర్భిణీ స్త్రీల కోసం " తలసేమియా చిన్నారుల కోసం " ఇప్పటి వరకు 56 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కరోనా ( కోవిడ్ - 19 ) అత్యవసర సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి 235 మందికి ప్లాస్మా అందించడం జరిగింది. జూన్ 14 , వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా 18 సంవత్సరాలు పూర్తయిన యువతి %ఢ% యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా ఉండాలని కోరుచున్నాను. నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న వరంగల్ పోలీస్ శాఖ

# టీపీసీసీ కొత్త బాస్ ఎవరు.. హైకమాండ్ నిర్ణయం ఏంటి...



తెలంగాణ కాంగ్రెస్కు త్వరలోనే కొత్త అధ్యక్షుడు రాబోతున్నారు. లోక్సభ ఎన్నికలు ముగియడం, పీసీసీ చీఫ్గా రేవంత్ రెడ్డి పదవీకాలం కూడా ఈ నెలలో ముగుస్తుండటంతో గాంధీభవన్కు కొత్త బాస్ నియామకం అనివార్యమైంది. టీ.పీసీసీ చీఫ్ పదవి కోసం చాలా మంది సీనియర్లు ప్రయత్నిస్తున్నారు. అయితే ఏఐసీసీ పెట్టిన నిబంధన వారికి తలనొప్పిగా మారిందట. ఇంతకీ కాంగ్రెస్ హైకమాండ్ పీసీసీ చీఫ్ పదవికి పెట్టిన నిబంధన ఏంటి? పీసీసీ చీఫ్ పదవి ఆశిస్తున్న నాయకులు ఎవరు? తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పీసీసీ చీఫ్ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పీసీసీ చీఫ్గా ఉన్న రేవంత్రెడ్డిని సీఎం పదవి వరించింది. అయితే లోక్సభ ఎన్నికలు కూడా దగ్గర్లోనే ఉండటంతో ఆయన్నే పీసీసీ చీఫ్గా కొనసాగించారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు ముగిసాయి. కేంద్రంలో కొత్త ప్రభుత్వం కూడా కొలువు తీరింది. అదే సమయంలో రేవంత్రెడ్డి పీసీసీ చీఫ్ పదవి కూడా ఈ నెల 27తో ముగియబోతోంది. దీంతో జోడు గుర్రాలపై ఉన్న రేవంత్రెడ్డికి పార్టీ బాధ్యతల నుంచి విముక్తి కలిగించి, ఆయన పూర్తిగా పాలన మీదే దృష్టి సారించేలా చూడాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. అందుకే ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేయగలిగే నేతను పీసీసీ చీఫ్గా నియమించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు ప్రారంభించింది. పీసీసీ చీఫ్గా ఎవరిని నియమిస్తే బాగుంటుందనే చర్చ కాంగ్రెస్ క్యాడర్లో విస్తృతంగా జరుగుతోంది. గాంధీభవన్ బాస్గా హై కమాండ్ ఎవరిని నియమించినా తనకు సమ్మతమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్నారట. పార్టీని ప్రతిపక్షం నుంచి అధికారంలోకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి స్థాయిలో పనిచేయగలిగే వ్యక్తి ఎవరున్నారనే అంశంపై పార్టీ అధిష్ఠానం ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరైతే బాగుంటుంది? ఎవరైతే నేతలందరినీ కలుపుకొని వెళ్ళగలరు అనే దానిపై హై కమాండ్ సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం అనేక పలువురు సీనియర్ల పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. పీసీసీ చీఫ్ పదవిపై చాలా మంది సీనియర్ నేతలు ఆశలు పెట్టుకున్నట్లు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి తనకు పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని చాలారోజుల నుండి అడుగుతున్నారు. ఇప్పుడు కూడా తాను పీసీసీ చీఫ్ రేసులో ఉన్నట్లు చెబుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తాను పోటీ చేయకుండా ఇద్దరు కుమారులకు సీట్లు ఇప్పించుకుని గెలిపించుకున్న సీనియర్ నేత జానారెడ్డి పీసీసీ చీఫ్ పదవి కోరుతున్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా పీసీసీ చీఫ్ పదవి కావాలని హైకమాండ్ ని రిక్వెస్ట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలకు పీసీసీ చీఫ్ పదవి ఇవ్వరనే వాదన బలంగా వినిపిస్తోంది. దీంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల నేతలు పీసీసీ చీఫ్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం పీసీసీ చీఫ్ రేసులో ఉన్నారు. తాను విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని తనకి అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే బాగుంటుందని కాంగ్రెస్ పెద్దల దగ్గర చెబుతున్నట్లు సమాచారం. వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సైతం పీసీసీ రేసులో తాను ఉన్నట్లు ప్రకటించారు. మరో బీసీ నేత మధుయాష్కీ గౌడ్ కూడా పీసీసీ చీఫ్ రేసులో ఉన్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఏఐసీసీ సెక్రటరీ సంపత్కుమార్ సైతం ఆ పదవి తనకి వస్తుందనే ధీమాలో ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఆశించినా సంపత్కు టిక్కెట్ దక్కలేదు. అందుకే ఆయన పీసీసీ పదవి విషయంలో పట్టుపడుతున్నారు. ఎస్టీ సామాజికవర్గాల నుంచి మంత్రి సీతక్క, బలరాం నాయక్ కూడా పీసీసీ చీఫ్ పదవి కోసం ప్రయత్నిస్తున్నారు. చాలా మంది పీసీసీ చీఫ్ రేసులో ఉన్నప్పటికీ ఒక్కరికి ఓకే పదవి అనే నిబంధన ఏఐసీసీ పెట్టడంతో చాలా మంది సీనియర్లు అసంతృప్తి కి లోనవుతున్నారట. పీసీసీ పదవి ఆశిస్తున్న పలువురు నేతలు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా ఉన్నారు. దీంతో వీరందరికీ ఏఐసీసీ నిబంధన ఇబ్బందికరంగా మారిందట. కర్నాటక రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్.. పీసీసీ చీఫ్గా కూడా వ్యవహరిస్తున్నారు. పక్క రాష్ట్రంలో లేని నిబంధన తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు అంటూ ఇక్కడి సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా పీసీసీ చీఫ్ పదవి ఆశిస్తున్న మంత్రులు అధికార పదవి వదిలిపెట్టడానికి సిద్ధంగా లేరు.

కొంత మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం ఈ నిబంధనను వ్యతిరేకిస్తున్నారు. అయితే కొందరు నేతలు మాత్రం చట్టసభల్లో లేనివారు, ప్రభుత్వంలో భాగస్వామ్యం లేనివారికి పీసీసీ చీఫ్ పదవి ఇస్తే పార్టీకి ఎక్కువ సమయం ఇస్తారని చెప్తున్నారు. మరి కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే..

## కొడాలి నాని ఉక్కిరి బిక్కిరి - తాజా నిర్ణయంతో..!!



మాజీ మంత్రి కొడాలి నానికి వరుస షాక్ లు తగులుతున్నాయి. తాజా ఎన్నికల్లో వైసీపీతో పాటుగా కొడాలి నాని గుడివాడ నుంచి ఓడిపోయారు. మంత్రిగా, ఆ తరువాత కాలంలో కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలతో టీడీపీ నాని పైన గురి పెట్టింది. ఎలాగైనా గుడివాడలో ఓడించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అసెంబ్లీ పోరులో గుడివాడలో వెనిగళ్ల రాము చేతిలో కొడాలి నాని ఓడిపోయారు. ఆ తరువాత ఒక దాని తరువాత మరొకటి వరుస నిర్ణయాలు నానిని ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వైసీపీ ఫైర్ బ్రాండ్ కొడాలి నాని ఇప్పుడు టార్గెట్ అవుతున్నారు. ఏపీలో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు తరువాత వరుస నిర్ణయాలు జరుగుతున్నాయి. తాజా ఎన్నికల్లో ఓడిన కొడాలి నాని గతంలో చంద్రబాబు గురించి చేసిన వ్యాఖ్యల పైన టీడీపీ శ్రేణులు ఆగ్రహంతో ఉన్నారు. ఆయన ఇంటి పైన దాడికి ప్రయత్నించారు. కోడిగుడ్లు విసిరి నినాదాలు చేసారు. ఆ తరువాత గుడివాడలో కొడాలి నాని అనుచరులు ఆక్రమించుకున్న 7.66ఎకరాల స్థలాన్ని యజమానులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గుడివాడ రాజేందర్ నగర్‌లో రూ.100కోట్ల స్థలాన్ని నాని అనుచరులు ఆక్రమించుకున్నారు. ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో స్థల యజమానులకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. దీంతో స్థలం చుట్టూ ఉన్న ఫెన్సింగ్, లేఅవుట్‌లో గడ్డం గ్యాంగ్ ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక నిర్మాణాలను జేసీబీలతో ధ్వంసం చేశారు. ఇక, తాజాగా నానికి గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన భద్రత పైన అధికారులు సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. నానికి, ఆయన ఇంటికి కల్పించిన భద్రత ఉపసంహరించుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. కొడాలి నాని, వల్లభనేని వంశీ పైన ఇప్పటికీ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో, ఇప్పుడు ఈ వరుస నిర్ణయాలతో కొడాలి నాని ఎలాంటి అడుగులు వేస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది.ం

## ‘పెద్ద ఎత్తున భద్రతా దళాలను మోహరించండి’.. మోడీ సూచన



గత నాలుగు రోజుల్లో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య నాలుగు ఎన్‌కౌంటర్ల తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో పరిస్థితిని అంచనా వేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రధాని మోడీ మాట్లాడారు. కేంద్రపాలిత ప్రాంతంలో శాంతిభద్రతలు, సాయుధ బలగాలు చేపడుతున్న ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల గురించి ప్రధానికి పూర్తి సమాచారం అందించారు. సాయుధ బలగాల తీవ్రవాద నిరోధక సామర్థ్యాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని ప్రధాని అధికారులకు సూచించారు. భారీ భద్రతా దళాలను మోహరించాలని తెలిపారు. భద్రతా బలగాల మోహరింపు, ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలపై ప్రధాని అమిత్ షాతో చర్చించినట్లు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ మనోజ్ సిన్హా తెలిపారు. గవర్నర్ మనోజ్ సిన్హాతో కూడా మాట్లాడిన ప్రధాని, కేంద్ర పాలిత ప్రాంతంలో పరిస్థితిని సమీక్షించారు. స్థానిక యంత్రాంగం చేస్తున్న ప్రయత్నాలను మనోజ్ సిన్హా ప్రధానికి తెలియజేశారు. బుధవారం జమ్మూ కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో తాజా ఎన్‌కౌంటర్ జరిగింది, ఇందులో ఒక సైనికుడు గాయపడ్డాడు. గత నాలుగు రోజుల్లో దోడాలో ఇది రెండవ దాడి. కేంద్రపాలిత ప్రాంతంలో నాలుగో దాడి. జూన్ 9న రియాసి జిల్లాలో యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సుపై ఉగ్రవాదులు దాడి చేసి తొమ్మిది మందిని హతమార్చారు. ఒక రోజు ముందు, దక్షిణాదిలోని కతువా ప్రాంతంలో భద్రతా బలగాలు మరియు ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. కాగా.. దోడాలోని ఎత్తైన ప్రాంతాల్లో ముగ్గురు నుంచి నలుగురు ఉగ్రవాదులు ఉన్నారని, సవాళ్లతో కూడిన భూభాగంలో వారిని మట్టుబెట్టేందుకు సెర్చ్ ఆపరేషన్ జరుగుతోందని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. కొండ జిల్లాలోని భదర్వా-పఠాన్‌కోట్ రహదారిలోని చత్తర్‌గల్లా ఎగువ ప్రాంతంలోని జాయింట్ చెక్‌పోస్టుపై ఉగ్రవాదులు మంగళవారం రాత్రి దాడి చేయడంతో ఐదుగురు రాష్ట్రీయ రైఫిల్స్ సిబ్బంది, ఒక ప్రత్యేక పోలీసు అధికారి గాయపడ్డారు. ముట్టడిని పటిష్టం చేసేందుకు అదనపు బలగాలను ఆ ప్రాంతానికి పంపించారు. దోడాలో గత 24 గంటల్లో ఇది రెండో ఉగ్రవాద ఘటన కాగా, మూడు రోజుల్లో జమ్మూ కాశ్మీర్‌లో నాలుగో ఉగ్రవాద ఘటన.

## విద్యా కానుక కిట్లను త్వరితగతిన పంపిణీ చేయాలి



బాబు పాలనలో పగ, ప్రతీకారాలకు చోటుండదంటూ టీడీపీ తన అధికారిక వెబ్ సైట్ లో స్పష్టం చేసింది. ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా మాజీ సీఎం జగన్ బొమ్మ ఉన్న స్కూల్ బ్యాగులను ఈ ఏడాది తమ తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా పంపిణీ చేసేందుకు మార్గం సుగమం చేసింది. ముఖ్యంగా విద్యా కానుక కిట్లను ఆలస్యం చేయకుండా విద్యార్థులకు త్వరితగతిన పంపిణీ చేయాలని ఆదేశించారు ఏపీ సీఎం చంద్రబాబు. స్కూల్ బ్యాగులపై పార్టీ రంగులు ఉన్నప్పటికీ వాటినీ కూడా పంపిణీ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం స్కూల్ బ్యాగులను పార్టీ రంగులతో ముద్రించినా వృధా చేయకుండా విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 36 లక్షల మంది విద్యార్థులకు విద్యా కానుక కిట్లు పంపిణీ చేయాల్సిందిగా సూచించారు. విద్యా కానుక కిట్ల కోసం రూ. 700 కోట్లు వెచ్చించింది రాష్ట్ర ప్రభుత్వం. ఎన్నికల షెడ్యూల్ విడుదల సమయంలో టెండర్లు పిలవటంతో స్కూలు బ్యాగులపై గుర్తులు ముద్రించలేదని తెలిపారు అధికారులు.ు

## తెలంగాణలో త్వరలోనే మహిళా శక్తి క్యాంటీన్లు



తెలంగాణలో త్వరలోనే మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్‌లను ఏర్పాటు చేయబోతున్నామని సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇవి ఏర్పాటు చేయనున్నట్లు ఆమె చెప్పారు. తెలంగాణలో క్యాంటీన్ సర్వీసుల ఏర్పాటుపై సచివాలయంలో పలువురు అధికారులతో సీఎస్ శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్ సర్వీసుల ఏర్పాటు.. నిర్వహణ సహా తదితర అంశాలపై చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళా శక్తి క్యాంటీన్ సర్వీసులను తీసుకొస్తున్నామని సీఎస్ శాంతి కుమారి చెప్పారు. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. కలెక్టరేట్లు, అన్ని ప్రధాన కార్యాలయాలు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్టాండ్లు సహా పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని సీఎస్ శాంతికుమారి చెప్పారు. ఇప్పటికే అన్న క్యాంటీన్ల పేరుతో కేరళ, దీదీకా రసోయ్ అనే పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్ల పనితీరుపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే రెండు ఏళ్లలో కనీసం 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎస్ శాంతి కుమారి చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలను గ్రామైక్య సంఘాలకు అప్పగిస్తామని సీఎస్ చెప్పారు. క్యాంటీన్ నిర్వహణ కోసం తామే ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇక క్యాంటీన్ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటు ఎంత విస్తీర్ణంలో ఉండాలి.. రోడ్‌మ్యాప్ సహా ఇతర వివరాలపై ప్రణాళికలు రూపొందిస్తామన్నారు సీఎస్ శాంతి కుమారి. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.

# ఆహార ధరలు దారుణం.. పరిశ్రమ పేలవం..

**రిటైల్ ద్రవ్యోల్బణం మేలో4.75 %**

**ఆహార ధరల తీవ్రత ఏకంగా 8.69%**

**ఏప్రిల్ పారిశ్రామిక ఉత్పత్తి పురోగతి 5%**

**మూడు నెలల కనిష్టం**







న్యూఢిల్లీ: భారత తాజా కీలక ఆర్థిక గణాంకాలు కొంత ఆందోళన కలిగిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్రవ్య, పరపతి విధానానికి ప్రాతిపదిక అయిన రిటైల్ ద్రవ్యోల్బణం మేలో 4.75 శాతంగా నమోదయ్యింది. ఇది ఏడాది కనిష్టం అయినప్పటికీ, ఆర్‌బీఐ లక్ష్యం కన్నా 75 బేసిస్ పాయింట్లు అధికం. 2024 ఏప్రిల్‌లో ఈ రేటు 4.83 శాతంకాగా, 2023 మేనెల్లో ఈ రేటు 4.31 శాతంగా ఉంది. రిటైల్ ద్రవ్యోల్బణం ప్లస్ 2 లేదా మైనస్ 2తో 4 శాతంగా ఉండాలి. దీని ప్రకారం 6 శాతం వరకూ రిటైల్ ద్రవ్యోల్బణం ఉండవచ్చు. అయితే తమ లక్ష్యం ఎప్పుడూ 4 శాతం వద్ద రిటైల్ ద్రవ్యోల్బణం కట్టడి అని ఆర్‌బీఐ స్పష్టం చేస్తున్న సంగతి తెలిసిందే. జాతీయ గణాంకాల కార్యా లయం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. రిటైల్ ద్ర వ్యోల్బణంలో కీలక విభాగం-ఆహార ద్రవ్యోల్బణం మాత్రం మేలో తీవ్ర స్థాయిలో 8.69 శాతంగా నమోదైంది. ఏప్రిల్‌లో సైతం ఈ రేటు 8.70 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణం తీవ్రత అటు సామాన్యులకు, ఇటు వృద్ధి పురోగతికి అడ్డంకి కలిగించే అంశం. సమీక్షా నెల్లో పట్టణ ప్రాంతాల్లో 4.15% ద్రవ్యోల్బణం ఉంటే, గ్రామీణ ప్రాంతాల్లో ఇది సగటు 4.75 శాతంకన్నా అధికంగా 5.28 శాతంగా నమోదయ్యింది.

### పరిశ్రమ పేలవం

మరోవైపు పరిశ్రమల పురోగతికి సంబంధించి పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) పెరుగుదల ఏప్రిల్‌లో 5 శాతంగా నమోదయ్యింది. గత 3 నెలల్లో ఇంత తక్కువ స్థాయి ఇదే తొలిసారి. సూచీలో దాదాపు 70% వాటా కలిగిన తయారీ రంగం సమీక్షా నెల్లో పేలవ పనితనాన్ని ప్రదర్శించింది. ఎకానమీలో వ్యవసాయ రంగం వాటా దాదాపు 18.4%. పారిశ్రామిక రంగం వాటా 28.3 %. సేవల రంగం వాటా 53.3%. పారిశ్రామిక రంగంలో ఒక్క తయారీ రంగం వాటా దాదాపు 70%.

### ఇంధన డిమాండ్‌కు భారత్ దన్ను

న్యూఢిల్లీ: ఈ దశాబ్దం ద్వితీయార్థంలో అంతర్జాతీయంగా ముడిచమురు డిమాండ్‌కు భారత్ చోదకంగా ఉండగలదని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ)నివేదిక తెలిపింది. 2023-2030 మధ్య కాలంలో భారత్‌లో చమురు వినియోగం చైనాను మినహాయించి మిగతా అన్ని దేశాలకన్నా అధికంగా ఉంటుందని పేర్కొంది. ఇది ఏకంగా రోజుకు 13 లక్షల బ్యారెళ్ల (బీపీడీ) మేర పెరిగే అవకాశం ఉందని ఆయిల్ 2024 రిపోర్టులో పేర్కొంది. 2023లో రోజుకు 54 లక్షల బ్యారెళ్లుగా (బీపీడీ) ఉన్న చమురు డిమాండ్ 2030 నాటికి 3.2 శాతం పెరిగి (రోజుకు 13 లక్షల బ్యారెళ్లు) 67 లక్షల బీపీడీకి చేరగలదని అంచనా వేస్తున్నట్లు ఐఈఏ వివరించింది. 2025-2030 మధ్య కాలంలో భారత్‌లో చమురుకు డిమాండ్ 9,00,000 బీపీడీ మేర పెరగనుండగా, చైనాలో ఇది 5,70,000 బీపీడీగా ఉండనుంది. అంతర్జాతీయంగా చూస్తే 2029 నాటికి ఆయిల్ డిమాండ్ తారస్థాయికి చేరుకోగలదని ఐఈఏ తెలిపింది.


# స్పీకర్ పదవి.. బీజేపీ రిస్క్ చేస్తుందా

**కీలక పదవిపై టీడీపీ, జేడీ(యూ) ఆసక్తి**

**బీజేపీని వెంటాడుతున్న ‘1999’ అనుభవం**

**నాడు ఎన్డీఏ సర్కారును కూల్చింది ‘టీడీపీ’ స్పీకరే**

**హోరాహోరీ సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది.**



అంతా ఊహించినట్టే నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం కూడా చేశారు. మోదీ 3.0 మంత్రివర్గమూ కొలువుదీరింది. కానీ గత రెండు ఎన్నికల మాదిరిగా సొంతంగా మెజారిటీ సాధించడంలో బీజేపీ ఈసారి విఫలమైంది. దాంతో ఎన్డీఏ సంకీర్ణ సర్కారు మనుగడలో భాగస్వామ్య పక్షాల పాత్ర కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో అందరి కళ్లూ అతి కీలకమైన లోక్‌సభ స్పీకర్ పదవిపైనే నెలకొన్నాయి. ఎన్డీఏ కీలక భాగస్వామి టీడీపీ ఆ పదవిపై ఆసక్తిగా ఉందంటూ ముందునుంచీ వార్తలొస్తున్నాయి. తాజాగా జేడీ(యూ) పేరూ విన్పిస్తోంది. అవి నాలుగైదు కేబినెట్ బెర్తులు కోరినా ఎన్డీఏ పెద్దన్న బీజేపీ మాత్రం చెరో రెండింటితో సరిపెట్టింది. కనుక స్పీకర్ పోస్టుపై ఆ పార్టీలు పట్టుదలగా ఉన్నట్టు చెబుతున్నారు. కానీ అపారమైన విచక్షణాధికారాలుండే స్పీకర్ పాత్ర కీలక సమయాల్లో అత్యంత నిర్ణాయకంగా మారుతుంటుంది. మరీ ముఖ్యంగా సంకీర్ణ ప్రభుత్వాల్లో లోక్‌సభ స్పీకర్ పాత్రకుండే ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. పైగా గతంలో టీడీపీకి స్పీకర్ పోస్టు ఇచ్చి సర్కారును కుప్పకూల్చుకున్న అనుభవమూ బీజేపీకి ఉంది. ఈ నేపథ్యంలో కీలక పదవిని మిత్రపక్షాల చేతిలో పెట్టే రిస్కుకు బీజేపీ పెద్దలు మరోసారి సిద్ధపడతారా అన్నది సర్వత్రా ఆసక్తి రేపుతోంది... అది 1999. రాజకీయ అస్థిరతకు చెక్ పెట్టే ఉద్దేశంతో వాజ్‌పేయి సారథ్యంలోని ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం లోక్‌సభలో బలపరీక్షకు సిద్ధపడింది. మద్దతిస్తామన్న పలు ఇతర పార్టీలు తీరా అసలు సమయానికి అడ్డం తిరగడంతో ఒకే ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం కుప్పకూలింది. నాడు స్పీకర్‌గా ఉన్న టీడీపీ నేత జీఎంసీ బాలయోగి తీసుకున్న నిర్ణయమే అందుకు కారణంగా మారడం విశేషం! అంతకు కొద్ది రోజుల ముందే ఒడిశా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కాంగ్రెస్ ఎంపీ గిరిధర్ గమాంగ్‌ను ఓటింగ్‌కు అనుమతించాలా, లేదా అన్న ధర్మసందేహం తలెత్తింది. స్పీకర్‌గా తన విచక్షణాధికారాలను ఉపయోగించి గమాంగ్‌ను ఓటింగ్‌కు అనుమతిస్తూ బాలయోగి నిర్ణయం తీసుకున్నారు. చివరికి విశ్వాస తీర్మానానికి అనుకూలంగా 269 ఓట్లు రాగా వ్యతిరేకంగా 270 వచ్చాయి. అలా గమాంగ్ వేసిన ఒక్క ఓటు ప్రభుత్వాన్ని పడ గొట్టింది. ఎన్డీఏ సర్కారుకు బయటినుంచి మద్దతిచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు కోరిక మేరకు స్పీకర్ పదవిని ఆ పార్టీకిస్తూ నాటి ప్రధాని వాజ్‌పేయి నిర్ణయం తీసుకున్నారు. పాతికేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు బాబు మరోసారి టీడీపీకి స్పీకర్ పదవి కోరుతున్నట్టు వార్తలొస్తుండటం విశేషం!

### జిస్కా స్పీకర్, ఉస్కీ సర్కార్!

మోదీ 3.0 ప్రభుత్వం కొలువుదీరినా బీజేపీకి సొంతంగా మెజారిటీ రాని విషయం తెలిసిందే. లోక్‌సభలో మెజారిటీ మార్కు 272 కాగా బీజేపీకి 240 మంది ఎంపీలే ఉన్నారు. ఎన్డీఏ భాగస్వాముల్లో 16 ఎంపీలున్న టీడీపీ, 12 మంది ఉన్న జేడీ(యూ) ప్రభుత్వ మనుగడకు కీలకంగా మారాయి. సంకీర్ణ ప్రభుత్వాల మనుగడలో స్పీకర్ పదవి ఎంత కీలకమో 1999 నాటి వాజ్‌పేయి ప్రభుత్వ ఉదంతం నిరూపించింది. పైగా ‘జిస్కా స్పీకర్, ఉస్కీ సర్కార్ (స్పీకర్ పదవి దక్కిన వారిదే సర్కారు)’ అన్న నానుడి హస్తిన రాజకీయ వర్గాల్లో బాగా ఫేమస్ కూడా. అలాంటి కీలకమైన స్పీకర్ పదవిని ఈసారి టీడీపీ కోరుతోంది. మోదీ అందుకు అంగీకరించే సాహసం చేస్తారా అన్నదానిపై రకరకాల విశ్లేషణలు వెలువడుతున్నాయి. 2014, 2019ల్లో బీజేపీ సొంతగానే మెజారిటీ సాధించడంతో ఆయనకు ఇలాంటి పరీక్ష ఎదురవలేదు. అయితే మంత్రివర్గ కూర్పులో భాగస్వాముల డిమాండ్లకు మోదీ పెద్దగా తలొగ్గలేదు. టీడీపీ ఐదారు, జేడీ(యూ) నాలుగైదు బెర్తులు అడిగినా వాటికి చెరో రెండు పదవులతో సరిపెట్టారు. పైగా కీలకమైన శాఖలన్నింటినీ బీజేపీకే కేటాయించారు. కనుక స్పీకర్ పదవిని కూడా బీజేపీయే అట్టిపెట్టుకోవచ్చన్న అభిప్రాయం విన్పిస్తోంది.

### పవర్స్ అన్నీ ఇన్నీ కావు

లోక్‌సభ స్పీకర్‌కు సాధారణ అధికారాలతో పాటు అత్యంత కీలకమైన విచక్షణాధికారాలు కూడా ఉంటాయి. సభా నిబంధనలను తన విచక్షణ మేరకు నిర్వచించగలుగుతారు. అందుకే స్పీకర్ పదవిని పాలక పక్ష బలానికి, ఆధిపత్యానికి ప్రతీకగా భావిస్తుంటారు. లోక్‌సభను అజమాయిషీ చేస్తూ కార్యకలాపాలను సజావుగా నడిపించేది స్పీకరే. కనుక ఆ పదవి దక్కే పార్టీ సహజంగానే లోక్‌సభ కార్యకలాపాల అజెండా తదితరాలను ప్రభావితం చేయగలుగుతుంది. నిర్ణాయక సందర్భాల్లో ఇది కీలకంగా మారుతుంది. సభలో ప్రవేశపెట్టే బిల్లులు ద్రవ్య బిల్లా, సాధారణ బిల్లా అన్నది స్పీకరే నిర్ధారిస్తారు. సభా సంఘాలను ఏర్పాటు చేస్తారు. వాటి చైర్‌పర్సన్లు, సభ్యులను నియమిస్తారు. సభ్యుల సస్పెన్షన్ వంటి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సింది స్పీకరే. పార్లమెంటు సంయుక్త సమావేశాలకు సారథ్యం వహిస్తారు. అన్నింటికీ మించి ఏ అంశంపై అయినా సభలో ఓటింగ్ జరిగి రెండు పక్షాలకూ సమానంగా ఓట్లొస్తే స్పీకర్ పాత్ర మరింత కీలకంగా మారుతుంది. ఆయన నిర్ణాయక ఓటు ఎవరికి వేస్తే వారే నెగ్గుతారు!

# 3 నెలల్లో లక్ష దరఖాస్తులు

**ధరణి పోర్టల్‌కు అర్జీల వెల్లువ**

**కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు పెండింగ్‌లో 2.45 లక్షల దరఖాస్తులు**

**మార్చిలో స్పెషల్ డ్రైవ్ పేరుతో 1.5 లక్షల అర్జీలకు పరిష్కారం**

**లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయిన డ్రైవ్**

**అప్పట్నుంచి ఇప్పటివరకు మరో లక్ష దరఖాస్తులు**

**వీటిపై సమీక్షకు రేపు కలెక్టర్లతో సీసీఎల్‌ఏ వీడియో కాన్ఫరెన్స్**



హైదరాబాద్: తమ భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధరణి పోర్టల్‌కు కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వస్తున్నాయి. గత మూడు నెలల్లోనే లక్ష దరఖాస్తులు అందాయి. గతంలో పెండింగ్‌లో ఉన్న 2.45 లక్షల దరఖాస్తులను పరిష్కరించేందుకు ఈ ఏడాది మార్చిలో ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లక్షల సంఖ్యలో దరఖాస్తులు పరిష్కరించినా, మళ్లీ ధరణి పోర్టల్‌లో దరఖాస్తుల సంఖ్య మొత్తం 2 లక్షలకు చేరినట్టు తెలుస్తోంది. ఈ ఏడాది మార్చి మూడో వారంలో ఎన్నికల కోడ్ అడ్డంకితో డ్రైవ్ ఆగిపోయినప్పటి నుంచి ఇటీవలి వరకు కొత్తగా లక్ష దరఖాస్తులు వచ్చాయని సమాచారం. ఈ నేపథ్యంలో ధరణి దరఖాస్తుల పరిష్కారం కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ) నవీన్ మిత్తల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పురోగతిని పరిశీలించడంతో పాటు ఈ దరఖాస్తుల పరిష్కారం కోసం తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్లకు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయనుంది.

### ధరణి కమిటీ చొరవతో..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 2.45 లక్షల ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. కలెక్టర్ల పని ఒత్తిడికి తోడు పోర్టల్‌లోని సాంకేతిక కారణాలతో చాలా దరఖాస్తులు ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉండిపోయాయి. దీంతో ధరణి పోర్టల్‌ను సంస్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ చొరవతో ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి ఈ ఏడాది మార్చినెల మొదటి వారంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందుకోసం ప్రత్యేక మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే అదే నెలలో లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో స్పెషల్ డ్రైవ్‌ను ప్రభుత్వం నిలిపివేసింది. సాధారణ ప్రక్రియలో భాగంగా అడపాదడపా పరిష్కరించిన కొన్ని దరఖాస్తులు కలిపి మొత్తం 1.5 లక్షల దరఖాస్తులను పరిష్కరించారు. ఇంకా మిగిలిన దాదాపు లక్ష దరఖాస్తులకు తోడు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ధరణి పోర్టల్‌కు వచ్చిన మరో లక్ష కలిపి ఇప్పుడు పెండింగ్ దరఖాస్తుల సంఖ్య మొత్తం 2 లక్షలకు చేరింది. ఈ నేపథ్యంలో సీసీఎల్‌ఏ మిత్తల్ శుక్రవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విడతల వారీగా ఒక్కోసారి ఐదారు జిల్లాల కలెక్టర్లతో గంట పాటు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ధరణి పోర్టల్‌తో పాటు ప్రజావాణి, గ్రీవెన్స్ కార్యక్రమాల సందర్భంగా వచ్చిన దరఖాస్తులు, సీఎం కార్యాలయానికి నేరుగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విషయమై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయనున్నారు.

## ఇజ్రాయెల్‌లో బాంబుల మోత.. రాకెట్లతో హెజ్బుల్లా దాడి..



ఢిల్లీ : ఇజ్రాయెల్‌లో ఉద్రిక్తకర పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఉత్తర ఇజ్రాయెల్‌పై హెజ్బుల్లా దాడులకు తెగబడింది. రాకెట్ల దాడులతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కానీ, తీవ్ర ఆస్తి నష్టం జరిగింది. అయితే, హెజ్బుల్లాకు చెందిన కీలక కమాండర్ తలెబ్ సమీ అబ్దుల్లా హత్యకు ప్రతీకారంగానే ఇజ్రాయెల్‌పై దాడులు చేసినట్టు హెజ్బుల్లా ప్రకటించింది. దాదాపు 170 రాకెట్లతో హెజ్బుల్లా.. ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. ఇజ్రాయెల్, హెజ్బుల్లా మధ్య ఘర్షణ ప్రారంభమైన తర్వాత జరిగిన ఇదే అతిపెద్ద దాడి అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్(ఐడీఎఫ్) ఓ ప్రకటనలో తెలిపింది. ఇక, ఇప్పటి వరకు లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 400 మంది హెజ్బుల్లా సభ్యులు మరణించినట్టు సమాచారం. మరోవైపు.. హెజ్బుల్లా దాడుల నేపథ్యంలో ఇటు ఇజ్రాయెల్ సైతం దాడులను తీవ్ర తరం చేసింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి అమెరికాతో సహా అంతర్జాతీయ స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్న వేళ హెజ్బుల్లా ఈ దాడికి పాల్పడటంతో చర్చనీయాంశంగా మారింది.

## నీళ్లు ఇవ్వలేదని కాల్పులు జరిపారు"



ఢిల్లీ : జమ్ముకశ్మీర్‌లోని కథువా జిల్లా, హీరానగర్ పరిధిలోని సైదా సోహల్ గ్రామంలో మంగళవారం రాత్రి ఒక ఇంటిలోకి ఉగ్రవాదులు ప్రవేశించారు. విషయం తెలియగానే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఒక ఉగ్రవాది హతమయ్యాడు. ఈ ఘటనలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఓంకార్ అనే వ్యక్తి గాయపడ్డాడు. అతను ఘటనాక్రమాన్ని పోలీసులకు వివరించాడు. కథువాలోని జీఎంసీలో చికిత్స పొందుతున్న ఓంకార్ పోలీసులతో మాట్లాడుతూ తమ ఇంటి బయట అకస్మాత్తుగా పేలుడు శబ్దం వినిపించిందని, దీంతో తామంతా తలుపులు వేసుకుని, లోపలికి వెళ్లే ప్రయత్నిం చేస్తుండగా కాల్పులు జరిగాయన్నాడు. ఇంతలో ఉగ్రవాదులు లోనికి ప్రవేశించి తమ ఇంటిలోని ఒక మహిళను నీరు అడిగారని, ఆమె నిరాకరించడంలో కాల్పులు జరిపారని ఓంకార్ తెలిపాడు. వెంటనే తాము ఇంటిలోని మూలల్లో దాక్కున్నామన్నారు. సమపంలోని ఇళ్లలోని వారు కూడా ఇంటి తలుపులు వేసుకున్నారన్నారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే భద్రతా బలగాలు ఘటనా స్థలానికి చేరుకుని ఎదురుదాడి ప్రారంభించి, ఓ ఉగ్రవాదిని మట్టుబెట్టాయి. ప్రస్తుతం అతని సహచర ఉగ్రవాది కోసం గాలింపు కొనసాగుతోంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం ఉగ్రవాదులు భుజాలపై బ్యాగులు ధరించారు. వారి దగ్గర ఆయుధాలు ఉన్నాయి. ఈ ఎన్‌కౌంటర్ దరిమిలా సైదా సోహల్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో భయాందోళనకర వాతావరణం నెలకొంది.

## 'నేను స్వార్థపరుడిని కాదు.. దేశ అభివృద్ధి కోసం పనిచేస్తా'



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి తాను స్వార్థపరుడిని కాదని, తన దృష్టి దేశ అభివృద్ధిపైనే ఉందని అన్నారు. తాను దృష్టి కేవలం సొంత రాష్ట్రం కర్ణాటకపైన లేదని, మొత్తం భారత్ దేశం అంతటా అభివృద్ధి చెందాలని ఉ?న్నట్లు తెలిపారు. ఆయన భారీ పరిశ్రమల శాఖమంత్రిగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. టెస్లా వంటి అంతర్జాతీయ కంపెనీ కర్ణాటకలో తన ఫ్యాక్టరీ పెట్టాలని ఆసక్తి చూపుతుందా? అని ఓ రిపోర్టర్ అడిగిన ప్రశ్నపై స్పందించారు. " టెస్లా వంటి కంపెనీని కర్ణాటకకు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాం. అయితే నా ప్రాధ్యాన్యత కేవలం కర్ణాటకకు పరిమితం కాదు. ఇది దేశం మొత్తానికి సంబంధించిన అభివృద్ధి. దాని ప్రకారమే పని చేస్తాం. నేను అంత స్వార్థపరుడిని కాదు. దేశ అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేస్తా" అని హెచ్‌డీ కుమార స్వామి అన్నారు. నరేంద్ర మోదీ మూడో సారి ప్రధానిగా ప్రమాస్వీకారం చేసిన సందర్భంగా టెస్లా సీఈఓ ఇలాన్ మాస్క్ మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. తన కంపెనీలు ఇండియాలో పని చేయాలని ఎదురుచూస్తున్నట్లు 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఇక.. బీజేపీ కూటమిలో భాగంగా కుమార? స్వామి జేడీఎస్ పార్టీ రెండు లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించింది. దీంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కుమారస్వామి కేంద్రమంతి పదవి దక్కించుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ఎన్డీయే కూటమి పార్టీలు 28 స్థానాలకు గాను 19 సీట్లతో విజయం సాధించాయి.

## ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై టీజీఎస్ఆర్టీసీ క్లారిటీ



హైదరాబాద్: ఆర్టీసీ చార్జీల పెంపుపై వస్తున్న వార్తలపై తెలంగాణ ఆర్టీసీ స్పందించింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో సాధారణ ఛార్జీలు పెరిగాయని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. సాధారణ చార్జీలు యథాతథంగానే ఉన్నాయి. హైవేలపై టోల్ చార్జీలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఆ పెంచిన టోల్ చార్జీల మేరకు టికెట్‌లోని టోల్ సెస్‌ను సంస్థ సవరించింది. ఈ సవరించిన టోల్ సెస్ ఈ నెల 3వ తేదీ నుంచే అమల్లోకి వచ్చింది. టోల్ ప్లాజాలున్న రూట్లలోనే టోల్ సెస్‌ను యాజమాన్యం సవరించింది. సాధారణ రూట్లలో టికెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పుల్లేవని సజ్జనార్ ట్వీట్ చేశారు. టీజీఎస్ఆర్టీసీ సాధారణ బస్ ఛార్జీలను పెంచిందని వాస్తవాలు తెలుసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు.

# ఆగని విష ప్రచారం

- ఓటమికి ముస్లింలే కారణమంటూ బీజేపీ నిందలు
- భయాందోళనలకు గురి చేసిన హిందూత్వ ఎజెండా
- హిందువుల్లోనూ దూరమైన సమాజాలు
- ప్రతిపక్షానికే జై కొట్టిన మరాఠాలు, దళితులు



న్యూఢిల్లీ : లోక్సభ ఎన్నికల్లో తమ బలం పడిపోవడానికి మైనారిటీలే కారణమని పలువురు బీజేపీ నేతలు నిందిస్తున్నారు. హిందువుల్లో కొన్ని వర్గాలు తమకు మద్దతు ఇవ్వలేదన్న వాస్తవాన్ని అంగీకరించేందుకు వారు నిరాకరిస్తున్నారు. ఎందుకంటే మైనారిటీలను నిందించడం చాలా తేలిక. పైగా అది వ్యూహాత్మకం కూడా. పరాజయాల తర్వాత బీజేపీలో మొట్టమొదటిసారిగా స్పందించింది అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ. ఏ మతాన్నీ నేరుగా పేరు పెట్టి విమర్శించకపోయినా 'ఓ సమాజం' అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈశాన్య ప్రాంతంలోని మణిపూర్, నాగాలాండ్, మేఘాలయలో బీజేపీ ఓటమికి ఓ మతం వారే కారణమని ఆయన నిందలు వేశారు. ఆయా రాష్ట్రాల్లో క్రైస్తవుల సంఖ్య గణనీయంగా ఉండడంతో ఆయన వారిని ఉద్దేశించే ఈ మాటలు అన్నారని అర్థమవుతోంది. ఆ తర్వాతి వంతు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ది. రాష్ట్రంలో బీజేపీ బలం 23 నుండి 9కి పడిపోవడానికి ముస్లింలే కారణమని ఆయన ఆరోపించారు.

**అర్ధ సత్యమే**

వీరిద్దరి ప్రకటనలు చూసిన తర్వాత బీజేపీ మద్దతుదారులు వాట్సప్లో పోస్టులు ప్రారంభించారు. పోలింగ్ కేంద్రాల వెలుపల ముస్లింలు బారులుతీరి నిలబడిన దృశ్యాలను ప్రచారంలోకి తీసుకొచ్చారు. ఎన్సీపీ నేత అజిత్ పవార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే కుమారుడు, 18వ లోక్సభకు ఎన్నికైన శిశిర్ షిండే కూడా ముస్లింలపై నిందలు వేశారు. ముస్లింలు ప్రతిపక్ష కూటమి వైపు నిలిచారని, మహారాష్ట్రలో బీజేపీ ఓటమికి వారే కారణమని మండిపడ్డారు. అయితే ఈ నాయకులు చెప్పిన దానిలో అబద్ధమేమీ లేదు. కానీ అది అర్ధ సత్యమే. ఎందుకంటే అదే ప్రధాన కారణం కాదు. మెజారిటీ సమాజంలోని అనేక వర్గాలు బీజేపీకి వ్యతిరేకంగా నిలబడడం వల్లనే ఆ పార్టీ భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చింది.

**2019 నుండే హిందూత్వ ఎజెండా అమలు**

2019 ఎన్నికల సమయంలో ముస్లిం ఓట్లు ఎందుకు ఈ తరహాలో సంఘటితం కాలేదు? ముస్లింలపై దాడులు, వేధింపులు ఆ కాలంలోనే అధికంగా జరిగాయి. 2019 ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే బీజేపీ తన హిందూత్వ ఎజెండాను అమలు చేయడం మొదలు పెట్టింది. 2019 ఆగస్టులో ఆర్టికల్ 370ని పార్లమెంట్ రద్దు చేసింది. సంవత్సరం తర్వాత అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. సార్వత్రిక సమరం మొదలు కావడానికి ముందు ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేయాలన్న ఉద్దేశాన్ని పాలక పక్షం బయట పెట్టింది. లోక్సభ ఎన్నికలు ప్రారంభం కావడానికి రెండు నెలల ముందు ఫిబ్రవరిలో బీజేపీ పాలిత ఉత్తరాంచల్ ప్రభుత్వం యూసీసీని అమలు చేసింది. ఇక చివరిగా ఎన్నికలకు నెల రోజుల ముందు దేశ ప్రజలు ఎంతగా వ్యతిరేకించినప్పటికీ పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) నోటిఫై చేసింది.

**ఆశాకిరణంగా 'ఇండియా'**

యూసీసీ అమలు, సీఏఏ తర్వాత జాతీయ పౌరుల రిజిస్టర్ అనివార్యం కావడంతో ముస్లింలలో భయాందోళనలు చెలరేగాయి. ఈ రెండు చర్యల కారణంగా తమ గుర్తింపు, భారత పౌరసత్వంపై తమ వాదనలు కాలగర్భంలో కలిసిపోతాయని వారు భావించారు. తీవ్ర ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్న ముస్లింలలో ఇండియా కూటమి ఆవిర్భావం కొండంత ధైర్యాన్ని కలిగించింది. 2019లో బీజేపీని ఓడించే సత్తా ఉన్న అభ్యర్థులకే వారు ఓటేశారు. అతను ఏ పార్టీ అభ్యర్థి అని వారు చూడలేదు. ఈసారి అలా జర గలేదు. మద్దతు అందించడానికి వారికి ఓ కూటమి కన్పించింది. కూటమి లేని చోట%ౌ%అంటే పశ్చిమ బెంగాల్, కేరళ, పంజాబ్ రాష్ట్రాల్లో మాత్రం వారు తమ ఇష్టానుసారం ఓటేశారు. ముస్లిం ఓట్లు తమకు అవసరం లేదని బీజేపీ నేతలు ప్రకటిస్తుంటే ఆ వర్గం ఓట్లు తమకు పడతాయని పార్టీ నాయకత్వం ఎలా ఆశిస్తుంది? సాక్షాత్తూ ప్రధాని మోడీయే ముస్లింలను లక్ష్యంగా చేసుకొని విద్వేష ప్రసంగాలు చేశారు.

**చీలని ముస్లిం ఓట్లు**

మహారాష్ట్రలోని ముస్లింలు సంప్రదాయపరంగా ఎన్సీపీని బలపరుస్తూ ఉంటారు. శరద్ పవార్ నుండి విడిపోయిన తర్వాత కూడా ముస్లిం ఓట్లను ఆకర్షించేందుకు అజిత్ పవార్ విశ్వప్రయత్నం చేశారు. కానీ ఆ ప్రయత్నం ఫలించలేదు. ముస్లిం నేతలు ఫత్వాలు జారీ చేయడం వల్లనే తాము ఓడిపోయామని షిండే వర్గానికి చెందిన శివసేన నేత, రాష్ట్ర మంత్రి దీపక్ కేసర్కార్ నిందించారు. 2019లో మాదిరిగా ఈసారి ముస్లిం ఓట్లు చీలలేదు. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని మజ్లిస్ తరఫున బరిలో దిగిన సిట్టింగ్ ఎంపీ ఇంతియాజ్ జలీల్ ఓటమి పాలయ్యారు. ఆ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసిన మరో నలుగురు ధరావతులు సైతం కోల్పోయారు.

**వీరు కూడా%ౌ**

%బీజేపీ నేతలు తమ పరాజయాలకు ముస్లిం నేతలనే బాధ్యులను చేస్తున్నారు తప్పించి వాస్తవాలు గ్రహించడం లేదు. ఉదాహరణకు మరాఠీ మాట్లాడే హిందువులు కూడా ఆ పార్టీకి ఓటేయలేదు. శివసేన జన్మస్థలమైన ముంబయి నగరంలోని ఆరు పార్లమెంట్ స్థానాల్లో నాలుగింటిని ఇండియా కూటమి గెలుచుకుంది. బీజేపీకి భారీ మెజారిటీ ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందేమోనని భయపడిన షెడ్యూల్డ్ కులాల వారు కూడా ఆ పార్టీకి దూరం జరిగారు. మరాఠాలు బీజేపీపై ఆగ్రహంతో ఇండియా కూటమి వైపు మొగ్గారు.

# వాయనాడా? రాయ్ బరేలా?

- ఏ సీటు వదులుకోవాలన్నదానిపై రాహుల్ సతమతం
- ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి కేరళలో పర్యటన
- తాను ఏ నిర్ణయం తీసుకున్నా ఇరు నియోజకవర్గాలూ సంతోషిస్తాయి : కాంగ్రెస్ అగ్రనేత



న్యూఢిల్లీ :2019 సార్వత్రిక ఎన్నికల ఓటమిలో ఓదార్పునిచ్చిన కేరళలోని వాయనాడ్ ఎంపీ స్థానం ఒకవైపు.. తనయుడి కోసం తల్లి త్యాగం చేసిన యూపీలోని కాంగ్రెస్ కంచుకోట రారుబరేలీ లోక్సభ స్థానం ఇంకోవైపు.. ఇలా 2024 లోక్సభ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంచి మెజారిటీతో విజయం సాధించాడు. అయితే, నిబంధనల ప్రకారం.. రెండు స్థానాల్లో గెలిచినవారెవరైనా ఏదో ఒక స్థానాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. కాబట్టి, ఈ రెండు స్థానాలలో ఏ నియోజకవర్గానికి పరిమితం కావాలో? ఏ సీటును వదులుకోవాలో తెలియక రాహుల్ సతమతమవుతున్నట్టు తెలిసింది. అయితే, తాను ఏ నిర్ణయం తీసుకున్నా.. రెండు నియోజకవర్గాలు ఆ నిర్ణయంతో సంతోషంగా ఉంటాయని రాహుల్ చెప్పాడు. తనను రెండోసారి లోక్సభకు ఎన్నుకున్నందుకు వాయనాడ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన.. నియోజకవవర్గ ప్రజలను త్వరలో కలవటానికి ఎదురుచూస్తున్నానని తెలిపాడు. తాను వాయనాడ్ ఎంపీగా ఉండాలా లేక రారుబరేలీ ఎంపీగా ఉండాలా అనే సందిగ్ధత తన ముందు ఉన్నదన్నాడు. వాయనాడ్ లోక్సభ నియోజకవర్గంలో వరుసగా రెండోసారి ఘనవిజయం సాధించిన తర్వాత రాష్ట్రంలో ఆయన తొలిసారి పర్యటించారు. రోడ్ షో, బహిరంగ సభలలో పాల్గొన్న ఆయన పైవిధంగా అన్నాడు. తాను నిర్ణయం తీసుకోవటంలో దైవిక మార్గనిర్దేశాన్ని పొందుతానని చెప్పుకోనని మోడీపై పరోక్ష విమర్శలు చేశాడు. దేశంలోని ప్రధాన విమానాశ్రయాలు, పవర్ ప్లాంట్లను అదానీకి అప్పగించాలని దేవుడు ప్రధానిని నిర్దేశిస్తాడని రాహుల్ వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. 'కానీ, నేను మనిషిని. నా దేవుళ్లు దేశంలోని పేద ప్రజలు. కాబట్టి, నాకు ఇది చాలా సులభం. నేను ప్రజలతో మాట్లాడతాను. వారు ఏమి చేయాలో వారు నాకు చెబుతారు' అని రాహుల్ గాంధీ అన్నాడు. 2024 లోక్సభ ఎన్నికల్లో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించటం కోసమే పోరాటం చేశామనీ, ఆ పోరాటంలో ద్వేషాన్ని ప్రేమ, ఆప్యాయతతో అహంకారాన్ని వినయంతో ఓడించామని చెప్పాడు. భారత ప్రజలు తనకు స్పష్టమైన సందేశం పంపటంతో మోడీ ఇప్పుడు తన వైఖరిని మార్చుకోవాల్సిటుందని రాహు ఉంల్ అన్నారు. ఇటు కేరళలో, అటు యూపీలో కాంగ్రెస్ నేతృత్వంలోని కూటములు గణనీయమైన స్థానాలను గెలుపొందాయనీ, ఇప్పుడిదే రాహుల్ అనిశ్చితికి కారణమని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. అలాగే, ఉత్తర, దక్షిణ భారతదేశ అంశమూ ఇక్కడి ముడిపడి ఉండే అవకాశమున్నదని అంటున్నారు. కేరళలోని 20 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 18 స్థానాలు సాధించగా, యూపీలోని 80 సీట్లకు గానూ 43 స్థానాలు పొందిన ఇండియా బ్లాక్ అక్కడ ఎన్డీఏ కంటే ఎక్కువ సీట్లను సంపాదించగలిగింది. దీంతో బీజేపీ అనుకున్న లక్ష్యానికి గండి పడటంలో యూపీ ఫలితాలే కీలకమయ్యాయని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల పనుల వేగం పెంచాలి

- విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- వ్యవసాయం బలోపేతం : ఖమ్మం జిల్లా అధికారుల
- సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి




హైదరాబాద్ : సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో సాగు నీటిపారుదల, విద్యా శాఖల ప్రగతిపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్తో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతి, వాటికి కావాల్సిన నిధులు, పూర్తయ్యే గడువును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ప్రపంచంతో పోటీపడేలా ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పని చేయాలన్నారు. ఉద్యోగులు పారదర్శకంగా, జవాబుదారీగా వ్యవహరించాలని తెలిపారు. వ్యవసాయ ఆధారితమైన ఖమ్మం జిల్లాలో వ్యవసాయం బలోపేతం కోసం సాగు నీరందించే ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులైన ఎన్ఎస్పీ కెనాల్స్, సీతారామ ప్రాజెక్ట్, మధ్య తరహా, చిన్న తరహా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి క్యాలెండర్ తయారు చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల చిన్న తరహా సాగునీటి ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇప్పటికీ పనులు మొదలు కానీ (ఉదాహరణకు పండ్రేగుపల్లి) ప్రాజెక్టుల పనులను సత్వరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చెప్పారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాల నిర్మాణానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరుతో ఏడాది లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు వెంటనే భూములను గుర్తించాలన్నారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్షిప్స్ సంఖ్యను మరో వందకు పెంచాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సమస్యలు అధిగమించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పాలేరుకు సంబంధించి రూ.20 కోట్ల ఖర్చుతో 18 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చని తెలిపారు. సీజన్లో ప్రస్తుతమున్న సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు, చిన్న చిన్న పనులు పూర్తి స్థాయిలో చేసి, వాటి పూర్తి సామర్థ్యంతో చిట్ట చివరి ఆయకట్టుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను అభివృద్ధి పరచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగించి, నమోదులు పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, విద్యా శాఖలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులు, ప్రభుత్వశాలల అభివృద్ధి పనులు పాఠశాలల్లో నమోదులు పెరిగేలా చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఉపముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఇరిగేషన్ సీఈ విద్యాసాగర్, డీఈఓ సోమశేఖరశర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.